RNI.No. APTEL/2014/57702

Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 15-12-2025 సోమవారం | సంపుటి : 12 | సంచిక : 295 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | www.voodayam.com

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on

## విశాఖలోని బీచ్‌లో నేవీ మారథాన్



విశాఖలోని బీచ్‌లో ఆదివారం నేవీ మారథాన్ నిర్వహించారు. నావికా దళ ప్రధానాధికారి, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, అధికారులు హాజరయ్యారు. సుమారు 18 వేల మంది నావికులు, నేవీ విభాగాల ఉద్యోగులు, విశాఖ నగర వాసులు పాల్గొన్నారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి తీరం పొడవునా మారథాన్ నిర్వహించారు.

## హామీలన్నీ నెరవేరుస్తున్నాం

- జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అవినీతి, అక్రమాలతోఅప్పుల్లో ముంచింది
- పవన్ కల్యాణ్‌కు ఆత్మకూరు ప్రజలు రుణపడి ఉంటారు
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశంస
- కర్నూలులో దేవాదాయశాఖ జోనల్ కార్యాలయం ఏర్పాటు



**వుదయం, నెల్లూరు:**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఆత్మకూరు ప్రజలంతా రుణపడి ఉంటారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని 10 పంచాయతీ భవనాలకు డిప్యూటీ సీఎం నిధులు మంజూరు చేశారని తెలిపారు. అనేక అభివృద్ధి పనులకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఆత్మకూరు ఆసుపత్రిని 250 పడకలకు పెంచామని, భవన నిర్మాణం జరుగుతోందని వివరించారు. ''ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం. కర్నూలులో దేవాదాయశాఖ జోనల్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నాం. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని.. అవినీతి, అక్రమాలు, అప్పుల్లో ముంచింది. సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే దిక్కులేదు. రూ.120 కోట్లతో సోమశిల అభివృద్ధి పనులు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉద్యోగులకే రూ.32వేల కోట్ల బకాయిలు పెట్టారు. ఏడాదిగా వారి బకాయిలు రూ.12వేల కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించింది. జగన్ మాయలో పడి బొత్స మాట్లాడటం దురదృష్టకరం'' అని ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

## అభిమానులకు మెస్సీ కనువిందు





- మెస్సీకి స్వాగతంగా క్రీడాభిమానుల హర్షధ్వానాలతో స్టేడియం దద్దరిల్లింది
- ఉప్పల్ స్టేడియంలో క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన అర్జెంటినా కెప్టెన్ మెస్సీ
- స్టేడియమంతా కలియ తిరుగుతూ క్రీడాభిమానుల్లో జోష్‌ను నింపిన సాకర్ స్టార్

**వుదయం, హైదరాబాద్**

ఎన్నో రోజులుగా ఉత్కంఠగా ఎదురు చూసిన ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటినా కెప్టెన్ మెస్సీ హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ (ఉప్పల్) స్టేడియంలో క్రీడాభి మానులను ఉర్రూతలూగిం చారు. మెస్సీ స్టేడియంలో కి అడు గుపెట్టడం నుంచి ఆద్యంతం ఆసక్తిక రంగా సాగిన ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్-9 టీమ్ తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గోల్ సాధించి హైలైట్‌గా నిలిచారు. ఫుట్‌బాల్ దిగ్గజాలు రోడ్రిగో డి పాల్ (అర్జెంటీనా), లూయిస్ సువారెజ్ (ఉరుగ్వే) లతో కలిసి హైదరాబాద్ చేరుకున్న మెస్సీ స్టేడియంలో అడుగుపెట్టినప్పటి నుంచి చివరి వరకు గ్యాలరీలో ఉన్న క్రీడాభిమా నులకు అభివాదం చేస్తూ వారిలో జోష్ నింపారు

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగు

## ఆస్ట్రేలియా బీచ్‌లో కాల్పులు.. 10 మంది మృతి



**సిడ్నీ :** ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్‌లో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. దాదాపు 10 మంది ప్రాణాలు కోల్పోయారు. పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించిన ఇద్దరు గన్‌మెన్లు ఒక్కసారిగా ఫైరింగ్ మొదలుపెట్టడంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం నల్లటి ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు షాట్‌గన్స్‌తో సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారు.

### దుండగుడితో పోరాడిన పౌరుడు

బీచ్‌లోకి చొరబడిన దుండగులు విచ్చలవిడిగా కాల్పులు జరుపుతున్న వేళ ఓ స్థానికుడు వారిని అడ్డుకున్నాడు. ఓ సాయుధుడిని వెనుక నుంచి వెళ్లి బలంగా పట్టుకొని అతడి చేతిలో గన్‌ను లాగేసుకొన్నాడు. ఆ తర్వాత చేతికందిన వాటితో అతడిని తరిమికొట్టాడు. దీంతో అతడితో ఉన్న మరో దుండగుడు కూడా వెనక్కి తగ్గాడు.

## ప్రావిన్స్‌లో కుప్పకూలిన న్యూ అహోబిలం ఆలయం

- భారత సంతతి వ్యక్తి మృతి



**జోహన్నెస్‌బర్గ్:** దక్షిణాఫ్రికాలో నిర్మిస్తున్న న్యూ అహోబిలం ఆలయం కూలిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ దేశంలోని క్వాజులు నాటల్ ప్రావిన్స్‌లో నిర్మాణంలో ఉన్న నాలుగంతస్తుల న్యూ అహోబిలం ఆలయం శుక్రవారం కూలిపోయినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో 52 ఏళ్ల భారత సంతతి వ్యక్తి సహా నలుగురు మృతి చెందినట్లు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు, పలువురు ఆలయ అధికారులు విధుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారనే విషయంపై ఇంకా స్పష్టతలేదన్నారు. దీంతో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. టన్నులకొద్దీ శిథిలాలు ఉండటంతో.. వాటిని తొలగించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రమాదంలో మరణించిన భారత సంతతి వ్యక్తిని ఆలయ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, నిర్మాణ ప్రాజెక్టు మేనేజర్ విక్కీ జైరాజ్ పాండేగా గుర్తించినట్లు అధికారులు చెప్పారు. దాదాపు రెండేళ్లుగా ఆయన ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

## పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

- మా పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచుతాం
- యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్
- సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని పిల్లలపై మేము ఆంక్షలు విధించాం




సోషల్ మీడియా నేటి జీవనశైలిలో భాగమైంది. బోర్ కొట్టినప్పుడు, ఒత్తిడిగా అనిపించినప్పుడు తమ స్నేహితులతో మాట్లాడడం కోసం, సమాచారాన్ని పంచుకోవడానికి చాలామంది టీనేజ్ పిల్లలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను విపరీతంగా ఉపయోగిస్తున్నారని పలు సర్వేలు చెబుతున్నాయి. పిల్లల్లో సోషల్ మీడియా వ్యసనంపై ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సామాజిక మాధ్యమాలను అధికంగా ఉపయోగించడం మంచిది కాదని.. అందుకే తమ పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచుతామని యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్ తెలిపారు. వారాంతంలో తప్ప మిగిలిన రోజుల్లో యూట్యూబ్ సహా ఇతర సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని తమ పిల్లలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను, తన భార్య చాలా కఠినంగా ఉంటామన్నారు. వారాంతంలో కొన్ని పరిమితులతో వాటిని వాడుకోవడానికి అవకాశం ఇస్తామన్నారు. అంతే కాకుండా పిల్లలు సోషల్ మీడియాను ఎందుకు, ఏ విధంగా ఉపయోగిస్తున్నారనే విషయాలను గమనిస్తుండడం తల్లిదండ్రుల బాధ్యతల్లో ముఖ్యమైనదిగా తాను భావిస్తానన్నారు. పిల్లల అభ్యసనకు, నైతిక విలువలు నేర్చుకోవడానికి ఉపయోగపడే కంటెంట్‌ను సోషల్ మీడియాలో వారికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ ఆలోచనతోనే పిల్లలకు అవసరమైన సమాచారాన్ని అందించే 'యూట్యూబ్ కిడ్స్' యాప్‌ను 2015లో తాము రూపొందించినట్లు తెలిపారు. నీల్ మోహన్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు ఆయన తెలిపారు.

## పైశాచిక పబ్లిసిటీ

- గొంతు నులిమి చంపాడు
- భార్య మృతదేహాన్ని బైక్‌పై పీఎస్‌కు తీసుకొచ్చాడు

**వుదయం, సంతమాగులూరు:**



భార్యను హతమార్చిన భర్త.. మృతదేహాన్ని బైక్‌పై పీఎస్‌కు తీసుకొచ్చి లొంగిపోయిన ఘటన బాపట్ల జిల్లా సంతమాగులూరులో చోటు చేసుకుంది. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరుకు చెందిన వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరానికి చెందిన మహాలక్ష్మి (28) ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యాభర్తల మధ్య విభేదాలతో వెంకటేశ్వర్లుకు మహాలక్ష్మి దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం మాచవరం వెళ్లిన భర్త.. ఆమె తాలూకు బంగారం ఇస్తానని చెప్పి గ్రామ శివారుకు తీసుకెళ్లాడు. గొంతు నులిమి మహాలక్ష్మిని హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని బైక్‌పై సంతమాగులూరు పీఎస్‌కు తీసుకువచ్చి లొంగిపోయాడు. వెంటనే పోలీసులు ఆమెను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనంతరం రొంపిచర్ల పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నెల్లూరు మేయర్ పదవికి రాం.. రాం..


**వుదయం, నెల్లూరు :**




నెల్లూరు మేయర్ పదవికి పొట్లూరు స్రవంతి రాజీనామా చేశారు. రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఆమె ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్‌కు రాజీనామా పత్రాన్ని అందిస్తానని చెప్పారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో వాట్సప్‌లో పంపారు. వాట్సప్ ద్వారా రాజీనామా పంపడంతో జిల్లా కలెక్టర్ ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 18న అవిశ్వాస తీర్మాన సమావేశం జరగనున్న నేపథ్యంలో రాజీనామా చేస్తున్నట్లు స్రవంతి ప్రకటించారు.




## లిబియాలో భారతీయ కుటుంబం కిడ్నాప్




### రూ.2 కోట్లు ఇవ్వాలని కిడ్నాపర్ల డిమాండ్!



**లిబియా :** ఆఫ్రికా దేశం లిబియాలో భారతీయ కుటుంబం కిడ్నాప్‌నకు గురయ్యింది. బాధితులను విడిచిపెట్టేందుకు దుండగులు రూ.2కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు గుజరాత్ పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబం రాష్ట్రంలోని మెహసాణా జిల్లాకు చెందినవారుగా వెల్లడించారు. మెహసాణా సూపరింటెండెంట్ అధికారి హిమాన్షు సోలంకి కథనం ప్రకారం.. కిస్మత్‌సింగ్ చావ్డా, ఆయన భార్య హీనాబెన్, కూతురు దేవాన్షి కిడ్నాప్‌నకు గురయ్యారు. పోర్చుగల్‌లో స్థిరపడ్డ కిస్మత్ సోదరుడు వద్దకు వలస వెళ్లాలని తొలుత ఆ కుటుంబం భావించింది. ఇందుకోసం అక్కడి ఏజెంట్ సాయం కోసం యత్నించింది. ఓ ఏజెంట్ ద్వారా గతనెల 29న విమానంలో అహ్మదాబాద్ నుంచి దుబాయ్‌కి వెళ్లారు. అక్కడి నుంచి ఈ కుటుంబాన్ని లిబియాలోని బెంఘాజీ నగరానికి తీసుకెళ్లారు. అక్కడే వారిని కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భారతీయ ఏజెంట్ల ప్రమేయం లేదని పోలీసులు స్పష్టం చేశారు. కిడ్నాపర్లు బాధిత కుటుంబాన్ని సంప్రదించి.. రూ.2కోట్లు డిమాండ్ చేశారన్నారు. స్థానిక కలెక్టర్ ప్రజాపతికి ఈ విషయాన్ని వెల్లడించారు. దీన్ని విదేశాంగ మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ కుటుంబాన్ని క్షేమంగా తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

## నోటి దురుసు

### ఢిల్లీని ఆక్రమిస్తామని లష్కరే తయ్యబాకు చెందిన పాక్ ఉగ్రవాది రెచ్చగొట్టే వ్యాఖ్యలు



**వుదయం డెస్క్ నుంచి..** తీవ్రవాదులకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మితిమీరుతున్నాయి. భారత్‌ను ఉద్దేశిస్తూ.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థ లష్కరే తయ్యబాకు చెందిన నాయకుడు మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. దిల్లీని ఆక్రమిస్తాం అని అర్థం వచ్చేలా.. ఆ నగరాన్ని పెళ్లికూతురుగా చేస్తామంటూ వ్యాఖ్యానించాడు. ఈ క్రమంలో భారత వైమానిక దళంపై కూడా నోరుపారేసుకున్నాడు. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడు అబ్దుల్ రవూఫ్. పాక్ ఆర్మీ అతడిని సాధారణ పౌరుడిగా పేర్కొంది. అయితే, భారత్‌పై దాడులకు బహిరంగంగా పిలుపునిస్తూ చేసిన వ్యాఖ్యల్లో అతడిలోని ఉగ్ర భావజాలం స్పష్టమవుతుంది. తాజాగా ప్రసంగంలో అతడు మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్ లో సాయుధపోరాటం సమసిపోయిందనే వాదనలను కొట్టిపారేశాడు. వివాదం మరింత తీవ్రమవుతుందని హెచ్చరించాడు. ఎల్ఇటీ సహ వ్యవస్థాపకుడు అబ్దుల్ రెహమాన్ మక్కీని ఉద్దేశిస్తూ.. భారత రాజధాని (దిల్లీని ఉద్దేశిస్తూ)ని స్వాధీనం చేసుకోవడమే తమ గ్రూపు లక్ష్యమన్నాడు.

# వుదయం సంపాదకీయం

## డ్రగ్స్ కట్టడి సాధ్యమా!

తెలుగు రాష్ట్రాల్లో చాపకింద నీరులా విస్తరిస్తూ, యువత జీవితాలను నాశనం చేస్తున్న సమస్యల్లో డ్రగ్స్ వినియోగం ముందువరసలో ఉంది. గతంలో పంజాబ్ వంటి సరిహద్దు రాష్ట్రాలకు, మెట్రో నగరాలకే పరిమితమైన ఈ జాడ్యం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలకు, పట్టణాలకు వేగంగా విస్తరిస్తోంది. తెలంగాణలోని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్టణం నగరాలలో డ్రగ్స్, గంజాయి వినియోగం బాగా పెరిగిందని పోలీసులు చెబుతున్నప్పటికీ, నిజానికి ఈ జాడ్యం ఉభయ రాష్ట్రాలలోని ద్వితీయ శ్రేణి నగరాలు, పట్టణాలకు వ్యాపించిందనేది బహిరంగ సత్యమే. వాడుతున్న మత్తుమందుల్లో తేడా ఉండొచ్చేమో గానీ, మత్తు ప్రభావం మాత్రం చాపకింద నీరులా వేగంగా తెలుగు నేల మీద విస్తరిస్తోంది. నగర ప్రాంతాల్లో ఐటి, సేవా రంగాలకు చెందిన కార్పొరేట్ ఉద్యోగులు వారాంతాలలో పబ్‌లలో పార్టీల పేరుతో డ్రగ్స్ తీసుకోవటం కామన్‌గా మారగా, సినీ, వ్యాపార, ఇతర ఉన్నత వర్గాల యువత జీవన శైలిలో ఇదొక భాగంగా మారింది.ముఖ్యంగా రేవ్ పార్టీల సంస్కృతి, గత ప్రభుత్వాల పట్టింపులేనితనం డ్రగ్స్ వినియోగం నానాటికీ పెరిగేందుకు దోహదపడ్డాయి. పదేళ్ల నాడు హైదరాబాద్‌లోని కొన్ని ఉన్నత వర్గాలకే పరిమితమైన డ్రగ్స్ వినియోగం నేడు రాజధాని శివారులోని ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలకూ పాకి, ఇప్పుడు జిల్లాల ప్రధాన పట్టణాలకూ విస్తరించింది. గంజాయి మొదలు కొకైన్ వినియోగానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అలవాటు పడ్డారని, చివరికి చాక్లెట్లు, లిక్విడ్ రూపంలోనూ వాడుతున్నారని పోలీసులు చెబుతున్నారు. గతంలో కేసులు పెట్టి చేతులు దులుపుకోవటం తప్ప చేసిందేమీ లేదని, ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ కేసుల విచారణ మీద ప్రభుత్వ పెద్దల ఒత్తిడి ఉండటంతో నాటి కేసులు నిర్వీర్యమయ్యాయనేది బహిరంగ సత్యమే. అటు ఎపిలోని మన్యం నుంచి వేలాది కిలోల గంజాయి రవాణా సమయంలో ఇతర రాష్ట్రాలలో పట్టుబడింది. గత ఐదేళ్లలో నేతల అక్రమార్జనకు ఇదొక వనరుగా మారింది. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా ఎపిలో గంజాయి వినియోగం పెరిగిపోయిందని పోలీసులు చెబుతున్నారు. దీనికి బానిసైన యువత పలు హింసాత్మక ఘటనలకు, దోపిడీలకూ పాల్పడటం జరుగుతోంది. గతంలో హై క్లాస్ రేవ్ పార్టీలు, పబ్బుల్లో మాత్రమే దొరికే డ్రగ్స్, గంజాయి వంటివి.. నేడు వీధి చివర కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో పట్టుబడటం పోలీసుల మాటను బలపరుస్తోంది.కింది స్థాయి వరకు ఇంతగా డ్రగ్స్ వినియోగం పాకిందంటే.. డ్రగ్స్ రవాణా, పంపిణీ వెనక ఒక బలమైన నెట్‌వర్క్ పనిచేస్తోందని స్పష్టంగా అర్థమవుతోంది. కానీ, నేటి వరకు డ్రగ్స్ వాడే వారినే అరెస్టు చేసి, కోర్టులో విచారణకు నిలపటం తప్ప డ్రగ్స్ రవాణ, పంపిణీలో కీలక సూత్రధారుల్లో ఒక్కరినీ పోలీసులు పట్టుకోలేకపోవటం వెనక బలమైన కారణాలే ఉన్నాయి. తెలంగాణలో గత ఏడాది కాలంగా తరచూ పోలీసులు హోటళ్లు, పబ్‌లమీద దాడులు, తనిఖీలు పెరిగాయి. తెలంగాణలోని సినిమా పరిశ్రమ ప్రభుత్వ సహకారం పొందాలంటే.. సినీ ప్రముఖులంతా డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాల్సిందేనని తెలంగాణ సిఎం గతంలోనే స్పష్టం చేశారు. పరిశ్రమలోని నటీనటులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తయారయ్యే షార్ట్ ఫిల్మ్స్‌లో తమ సందేశాలను ఇవ్వాలని, వాటిని థియేటర్లు ఉచితంగా ప్రదర్శించాలని, అప్పుడే టికెట్ ధరలు పెంచటానికి అనుమతిస్తామని తనను కలిసిన సినీ పరిశ్రమ ప్రముఖులకు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో డ్రగ్స్ వినియోగంపై మెగాస్టార్ చిరంజీవి ఓ వీడియో తీసి పంపి మిగిలిన నటులకు ఆదర్శప్రాయులుగా నిలిచారు. అలాగే, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరోకు 27 కార్లు, 59 బైకులు సమకూర్చటం, డ్రగ్స్ కట్టడిలో చురుగ్గా పనిచేసే అధికారులకు ప్రమోషన్లు ఇస్తాడ్రగ్స్ వినియోగంపై సమాచారం తెలిసిన వారు 87126 71111 నంబరుకు ఫోన్ చేసి నార్కోటిక్స్ విభాగానికి సమాచారం ఇవ్వాలని కూడా సిఎం పిలుపునిచ్చారు. అటు ఎపిలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమూ ఈ వ్యవహారంపై గట్టిగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే దీనిపై ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తోంది. గంజాయి సాగు చేసే వారి మీద చర్యలు తీసుకోవటమేగాక వారికి పెట్టుబడి పెడుతున్న వ్యక్తులెవరనే కోణంలోనూ విచారణ సాగుతోంది. తీరప్రాంతంలోని నౌకల నుంచి డ్రగ్స్ దిగుమతి కాకుండా చూడటం, ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు గట్టిగా నిఘా పెట్టాలని సూచించటం వంటి చర్యలు తీసుకున్నారు. గంజాయి సేవించి బహిరంగ ప్రదేశాల్లో ప్రజలమీద దాడులు చేస్తున్న బ్లేడ్ బ్యాచ్ ఆగడాలకూ పోలీసులు చెక్ పెడుతున్నారు. ముఖ్యంగా ఎపిలో గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను ఛేదించే దిశగా సర్కారులోని సంబంధిత విభాగాలు అడుగులు వేస్తున్నాయి. మాదక ద్రవ్యాలను సరఫరా చేసేవారు సాధారణంగా యుక్త వయస్కులను లక్ష్యంగా చేసుకుంటున్నారని, నూటికి 90 శాతం కేసుల్లో ఇది సిగరెట్, మద్యంతో అలవాటవుతోందని నిపుణులు చెబుతున్నారు. మాదకద్రవ్యాల సరఫరా ఒక చెయిన్‌లా సాగుతుందని, ఈ నెట్‌వర్క్‌ను బ్రేక్ చేయగలిగితే తొలినాళ్లలోనే చాలామందికి డ్రగ్స్ అందకుండా చూడొచ్చనేది వారి వాదన.డ్రగ్ డీలర్లు ఉన్నత వర్గాల యువతను హైక్లాస్ పార్టీలకు పిలిచి ఉచితంగా మద్యం సరఫరాతో మొదలుపెట్టి, వారిని క్రమంగా డార్క్‌వెబ్‌కు కనెక్ట్ చేసి డెలివరీ బాయ్స్ ద్వారా డ్రగ్స్‌ను ఇంటికే సరఫరా చేస్తున్నారని కూడా తమ కౌన్సిలింగ్‌లో తెలుస్తోందని డిఎడిక్షన్ సెంటర్ నిపుణులు వెల్లడిస్తున్నారు. పిల్లల ప్రవర్తనలో అసాధారణ రీతిలో మార్పులు కనిపిస్తున్నా, సాధారణ స్థాయిని మించి డబ్బులు ఖర్చు పెడుతున్నా, ఆ పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, ఇలాంటి లక్షణాలు కనిపించగానే డిఅడిక్షన్ సెంటర్లను సంప్రదించి, చికిత్సతోపాటు మానసిక కౌన్సెలింగ్ కూడా అందించాలని వారు చెప్పారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కౌన్సిలింగ్, అవసరాన్ని బట్టి చట్టపరమైన చర్యలతో బాటు స్కూలు స్థాయి నుంచే విద్యార్థులకు ఆయా విద్యాసంస్థల్లో కౌన్సిలింగ్, అవగాహనా శిబిరాలు నిర్వహించాలని వారు సూచిస్తున్నారు. డ్రగ్స్ వినియోగం, పంపిణి, సరఫరామీద విశేషమైన ప్రచారం, అవగాహన ఉన్నప్పుడే డ్రగ్స్ వినియోగం కట్టడి అవుతుంది. దీనికోసం అటు ప్రభుత్వాలు, ఇటు స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రముఖులు, విద్యా సంస్థల యాజమాన్యాల చొరవ కూడా కీలకమే. ఈ గలీజు దందా నడిపే వారి పట్ల కఠినంగా ప్రభుత్వాలు వ్యవహరించగలిగితేనే ఈ జాడ్యం దూరమవుతుంది. లేదంటే.. ఈ జాడ్యం మొత్తం సమాజాన్ని పెకలించకమానదు. కనుక ఇకనైనా, మాదకద్రవ్యాల మీద పోరులో మన ప్రభుత్వాలు మరింత దూకుడుగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరోకు 27 కార్లు, 59 బైకులు సమకూర్చటం, డ్రగ్స్ కట్టడిలో చురుగ్గా పనిచేసే అధికారులకు ప్రమోషన్లు ఇస్తాడ్రగ్స్ వినియోగంపై సమాచారం తెలిసిన వారు 87126 71111 నంబరుకు ఫోన్ చేసి నార్కోటిక్స్ విభాగానికి సమాచారం ఇవ్వాలని కూడా సిఎం పిలుపునిచ్చారు.గత ఐదేళ్లలో నేతల అక్రమార్జనకు ఇదొక వనరుగా మారింది. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా ఎపిలో గంజాయి వినియోగం పెరిగిపోయిందని పోలీసులు చెబుతున్నారు. దీనికి బానిసైన యువత పలు హింసాత్మక ఘటనలకు, దోపిడీలకూ పాల్పడటం జరుగుతోంది. గతంలో హై క్లాస్ రేవ్ పార్టీలు, పబ్బుల్లో మాత్రమే దొరికే డ్రగ్స్, గంజాయి వంటివి.. నేడు వీధి చివర కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో పట్టుబడటం పోలీసుల మాటను బలపరుస్తోంది.కింది స్థాయి వరకు ఇంతగా డ్రగ్స్ వినియోగం పాకిందంటే.. డ్రగ్స్ రవాణా, పంపిణీ వెనక ఒక బలమైన నెట్‌వర్క్ పనిచేస్తోందని స్పష్టంగా అర్థమవుతోంది. కానీ, నేటి వరకు డ్రగ్స్ వాడే వారినే అరెస్టు చేసి, కోర్టులో విచారణకు నిలపటం తప్ప డ్రగ్స్ రవాణ, పంపిణీలో కీలక సూత్రధారుల్లో ఒక్కరినీ పోలీసులు పట్టుకోలేకపోవటం వెనక బలమైన కారణాలే ఉన్నాయి. తెలంగాణలో గత ఏడాది కాలంగా తరచూ పోలీసులు హోటళ్లు, పబ్‌లమీద దాడులు, తనిఖీలు పెరిగాయి. తెలంగాణలోని సినిమా పరిశ్రమ ప్రభుత్వ సహకారం పొందాలంటే.. సినీ ప్రముఖులంతా డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాల్సిందేనని తెలంగాణ సిఎం గతంలోనే స్పష్టం చేశారు.

# సాహసమే శ్వాసగా సాగిపో

!ఢిల్లీ నగరవాసులు పీల్చుకున్న గాలి వల్ల రోజుకు 20 సిగరెట్లు పీల్చిన స్థాయిలో ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతున్నట్లు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. శీతాకాలం ప్రారంభం కాగానే ఢిల్లీ మహా నగరవాసుల గుండెల్లో గాలి కాలుష్య భయాలు చుట్టుముడుతుంటాయి. 3.4 కోట్ల జనాభా కలిగిన ఢిల్లీవాసుల ఊపిరితిత్తులు పొగసూరుతుంటాయి. గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయిలో కోరలు చాచడంతో వర్క్ ఫ్రమ్ హోమ్, విద్యాలయాలు మూసివేసి ఆన్‌లైన్ క్లాసులను తెరవడం, సగం మందితో కార్యాలయాల నిర్వహణ, వాహనాల క్రమబద్ధీకరణ, కృత్రిమ వర్షాలతో విషతుల్యమైన స్మోగ్ (స్మోక్ + ఫాగ్) తీవ్రతను తగ్గించడానికి ప్రయత్నాలు, భవన నిర్మాణాల నిలిపివేతలు, విమాన రాకపోకలకు ఇబ్బందులు, చీపుర్లతో ఊడ్వకుండా తడి గుడ్డలతో తుడవడం, వాటర్ ట్యాంకర్లతో నీటిని చల్లించడం, అనవసర వాహన రద్దీని నియంత్రించడం, వ్యాపార సముదాయాల పని సమయాల్లో కోతలు, ప్రజలు బయట తిరగవద్దని హెచ్చరికలు చేయడం లాంటి అసాధారణ చర్యలకు ప్రభుత్వాలు పూనుకోకతప్పని పరిస్థితులు అనివార్యం కావడం ప్రతి ఏటా కొనసాగుతూనే ఉంటాయి. గాలి నాణ్యత సూచీ (ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్) ఏడాది గరిష్ట స్థాయి దాదాపు 500 వరకు చేరడం చూస్తుంటాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం సురక్షిత స్థాయి 15 వరకు మాత్రమే ఉండాలి. కాని దాని కన్న 30 రెట్లకు పైగా అధిక పిఎం-2.5 కాలుష్య సూచీ చూపడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. ప్రతి ఏట శీతాకాల సీజన్ అక్టోబర్ - నవంబర్ నుంచి ఇలాంటి గాలి కాలుష్య భూతం మహానగరాలతో పాటు ఢిల్లీ వాసులకు నరకం చూపిస్తున్నది.

గాలి కాలుష్యానికి ప్రధాన కారణాలు: గాలి నాణ్యత సూచీ లేదా ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ 200 దాటితే 'పూర్' అని, 300 దాటితే 'వెరీ పూర్' అని, 400 దాటితే అత్యంత ప్రమాదకరమని వైద్యులు వర్గీకరిస్తారు. ఢిల్లీ లాంటి అధిక గాలి కాలుష్య పరిస్థితులు గుర్‌గావ్, పాట్నా, జైపూర్, లక్నో, హైదరాబాదు, ఘాజియాబాద్, కొల్‌కతా, ముంబాయి, బెంగళూరు, హైదరాబాదు లాంటి నగరాల్లో కూడా కొంత వరకు గమనించడం జరిగింది. భారత్‌లో బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి సగానికి పైగా జరగడం, అపరిమిత వాహనాలు విడిచే పొగ, నిర్మాణ రంగ ధూళి, గాలి వీచకపోవడం, శీతల వాతావరణం కమ్మేయడం, మంచు కురవడం, పరిశ్రమలు వదిలే పొగలు, సమీప రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను బహిరంగంగా కాల్చి వేయడం, పర్వదినాల్లో బాణాసంచా కాల్చడం లాంటి పలు కారణాలతో నగరాలు గాలి కాలుష్య కోరల్లో విలవిల్లాడుతున్నాయి. పాఠశాలలు మూసివేయడం, వాహనాలను పరిమితం చేయడం, గర్భిణులు-పిల్లల్ని గృహ నిర్బంధంలో ఉండాలని అనడం, తప్పనిసరి అయితేనే బయటకు రావాలని సూచించడం లాంటి విచిత్ర చర్యలను తీసుకోవడం అనివార్యం అవుతున్నది.

గాలి కాలుష్య నియంత్రణ మార్గాలు: తక్షణ ఉపశమనానికి కృత్రిమ వర్షాలు లేదా క్లౌడ్ సీడింగ్ పద్ధతిలో వానలు కురిపించే ప్రయత్నాలు వెంటనే చేయాలని నగరవాసులు కోరుతున్నారు. శిలాజ ఇంధన వాహనాలను నియంత్రించడం, ఈవీ వాహనాలను ప్రోత్సహించడం, పరిశ్రమలను నగరాల నుంచి తరలించడం, నిర్మాణ రంగాలకు తాత్కాలిక సెలవులు ప్రకటించడం, వ్యవసాయ వ్యర్థాల కాల్చివేతలను నిషేధించడం లేదా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం, బొగ్గు ఆధార విద్యుత్తు/ఇతర ఉత్పత్తులకు బ్రేకులు వేయడం, వంట చెరుకు/బొగ్గు/పిడకలతో వంటలు చేయడాన్ని తగ్గించడం, చలి మంటలను అదుపు చేయడం, హరిత క్షేత్రాలను పెంచడం లాంటి పటిష్ట చర్యలు అమలు పరిస్తే కొంత వరకు నగరవాసులకు ఊపిరి పీల్చడం తేలికవుతుందని తెలుసుకోవాలి. మహానగరాలు కాలుష్య కేంద్రాలుగా మారి మరింత ప్రమాదకర స్థాయికి చేరక ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి శాశ్వత ప్రాతిపదికన నివారణ చర్యలను త్రికరణ శుద్ధిగా చేపట్టాలి. ప్రభుత్వం ఏదైనా ప్రమాదంలో పడుతున్నది ప్రజలే అని గమనించాలి. పరిస్థితులు మరింత విషమించకుండా తక్షణమే మహానగర అభాగ్యులకు ఆయురారోగ్యాలను ప్రసాదించడానికి ప్రభుత్వాలు, నగర ప్రజలు నడుం బిగించాలి.

మన ఆరోగ్యం అన్నింటి కన్న ప్రధానమని తెలుసుకొని వివేకంతో, విచక్షణతో అడుగులు వేద్దాం, నగరాలను ఆవాస ప్రదేశాలుగా పునర్ నిర్మించుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము.


రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది.మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు.
అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు.''మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి'' అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. ''ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది''.
తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దాని తోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. ''ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు'' అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించలేదు. ''మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు'' అని పేర్కొన్నారు.1952 అక్టోబరు19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. ''మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి'' అని పేర్కొన్నారు.
దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు..s''ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆ మోదించ బ డింది.'' ఆ య న దీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు.
1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం.2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం.'' పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. ''మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు.''''మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి.'' అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. ''నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన



హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు'' అన్నారని గుప్తా తెలిపారు. ()ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. ''ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు''. ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. 57వ రోజు ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు. తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు. డిసెంబర్ 16వ తేదీన రెండెడ్ల బండి మీద కట్టిన రథంపై శ్రీరాములు అంతిమ యాత్ర జరిగింది. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,

# ఉక్కుమనిషి 'సర్దార్'



తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలాచారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబే ద్కర్‌ను నియమించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.తాను చదివిన విద్యాసంస్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు,బూటు,హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే- దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గురుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయించి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజలంతా కీర్తించిన ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించాడు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవాడు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యాక ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నాడు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యాసం స్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు,బూటు,హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడలేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన 'గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో కైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహాయింపుఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయవంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచ రుడు, కార్యదీక్షాపరుడు లభించాడని గాంధీ ప్రశంసిం చారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1912లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉప యోగపడింది.
గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకునిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలోచిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలందించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగించారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది- ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ- 'కుళ్లిన అవయవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పో వడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా- 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణాశీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపునిచ్చారు కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు.
1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని పటేల్ వ్యతిరేకించారు. సంస్థానాల విలీనంలో నెహ్రూ శాంతి కాముకతను కాదని, సైనిక చర్యలు చేపట్టి సర్దార్ విజయం సాధించారు. పాకిస్తాన్ కు 55 కోట్ల రూపాయలు ఇవ్వరాదని నెహ్రూతో వాదించారు. తొలి రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ రాజగోపాలాచారిని సమర్థించగా, పటేల్ రాజేంద్ర ప్రసాద్ ను ప్రతిపాదించి సఫలీకృతులైనారు. భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షునిగా అంబే ద్కర్‌ను నియమించ డంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. 1950లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ కృపలానీని సమర్థించగా, పటేల్ పురుషోత్తమ్ దాస్ టాండన్ ను గెలిపించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు.
పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.

# చెరగని గీతలు బాపు బొమ్మలు

ముగ్ధ మనోహర రూపాల సౌందర్యాన్ని నయనానందకరంగా చూపే కుంచె పేరే బాపు. బాపు గీసే బొమ్మలు మాట్లాడతాయి, సిగ్గు పడతాయి, నవ్విస్తాయి, వెక్కిరిస్తాయి, సకల చేష్టలూ ప్రదర్శిస్తాయి. బాపు రేఖాచిత్రాలు ఎలా గీసినా అవన్నీ కార్టూన్లు అయి సమ్మోహన పరుస్తాయి. అందమైన అమ్మాయికి మారుపేరు 'బాపు బొమ్మ'. బాపు రమణతో కలిసి సృష్టించిన బుడుగు, సీగాన పెసూనాంబ, రెండుజెళ్ళ సీత, అప్పుల అప్పారావు, గిరీశం, లావుపాటి పెళ్ళాం-బొచ్చుకుక్క లాంటి బుజ్జి మొగుడూ... వీరంతా గుర్తుకు వస్తే నవ్వు కాకుండా ఉండడం అసాధ్యం. బాపు జయంతి డిసెంబర్ 15న ఆ సందర్భంగా బాపు జ్ఞాపకాలు కొన్ని. బాపు (డిసెంబరు 15, 1933 – ఆగష్టు 31, 2014) బాపు గీత, బాపు వ్రాతలను తెలుగువారి సంస్కృతిలో భాగం చేసుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి బాపు. అయన చిత్రం ప్రచురించని తెలుగు పత్రికలు బహు అరుదు. బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. బాపు డిసెంబరు 15, 1933 వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లాయర్ పట్టా పుచ్చుకున్నాడు. అదే సంవత్సరం ఆంధ్ర పత్రిక దిన పకలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు.బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుండి బాపు చిత్రాలనూ, వ్యంగ్య చిత్రాలనూ, పుస్తకాల, పత్రికల ముఖ చిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశాడు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలూ, జీవితమూ, సంస్కృతీ, రాజకీయాలూ, భక్తీ, సినిమాలూ – అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి.దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండి తెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచిపోలేరు. బాపు దర్శకత్వంలో వచ్చిన తెలుగు, హిందీ సినిమాలు అవార్డులు, రివార్డులు పొందటముతో పాటు అచ్చ తెలుగు సినిమాకి ఉదాహరణలుగా చరిత్రలో నిలిచిపోయి.బాపు-రమణలవి అవిభాజ్య శరీరాలు. ఒకరిది లేఖా చిత్రమైతే, మరొకరిది రేఖా చిత్రం. రెండూ కలిస్తే మనోహర చిత్రం... అదే చలనచిత్రం. అందుకే బాపు, రమణ లను వేరు చేసి చూడలేం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, రమణల మధ్య స్నేహం పరిమళించింది. అది చివరి వరకూ కొనసాగింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్నపిల్లల మ్యాగజైన్‌కు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. . రమణ రాత, బాపు గీతలో వెలువడ్డ 'కోతికొమ్మచ్చి' 'బుడుగు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడిపోని అక్షర సుమాలు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాలముగ్గు' సినిమాను తెలుగు సినిమా ప్రేక్షకులు ఎప్పటికీ మరచి పోలేరు.1967లో సాక్షి (సినిమా) చిత్రదర్శకునిగా సినిమా రంగంలో అడుగు పెట్టిన బాపు మొదటి చిత్రంతోనే ప్రసంసలు అందుకొని, మొత్తం 41 చిత్రాలకు దర్శకత్వం వహించాడు. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి. సీతాకల్యాణం సినిమా లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతి, 1986 వ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంకయ్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి స్వీకరించారు.చెన్నై (తమిళ నాడు) శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి రాజ్యలక్ష్మి బహుమతి 1982లో, 1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ కళాప్రపూర్ణ, 1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ (ATA) వారిచే శిరోమణి బహుమతి అమెరికాలో స్వీకరణ,1993లో మిస్టర్ పెళ్ళాం సినిమాకు ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ బహుమతి,1995లో తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా (TANA) వారిచే తెలుగు చిత్ర కళా, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల

# ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు 60 వేల అల్యూమినియం టవర్ లాడర్ విరాళం



మధిర,డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి) ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ రోడ్‌లో ఉన్న మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్ ఫుట్‌బాల్ టర్ఫ్ కోర్టులో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆదర్శ స్పోర్ట్స్ మధిర పట్టణానికి చెందిన ఫౌండేషన్‌కు పుల్లఖండం వేంకట పురుషోత్తం అనసూయ మెమోరియల్ ట్రస్ట్, రూ.60,000 విలువైన 20 అడుగుల అల్యూమినియం టవర్ లాడర్‌ను విరాళంగా క్రీడా చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు గూడూరు కోటిరెడ్డి ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సంఘ సేవకుడు అన్నం శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి లాడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధిలో ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు,పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, చందా సీతారాములు,గూడూరు కోటిరెడ్డి, కొండూరు శివప్రసాద్,బండి నరసింహా రావు, సుధాకర్, శ్రీహరి,సత్యనారాయణ రెడ్డి,జంగా కోటిరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లఖండం సత్యనారాయణ మూర్తి ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు చెందిన 22 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ లను స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు. మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్ ఇన్‌చార్జ్‌లు కళ్యాణ ఆదర్శ్, శ్యాంబాబు,ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్ విరాళం అందించిన పుల్లఖండం వెంకట పురుషోత్తం అనసూయ మెమోరియల్ ట్రస్ట్‌కు, క్రీడా చేయూత ఫౌండేషన్‌కు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు :లింగాల కమల్ రాజు.



మధిర,డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయములో నూతన బిఆర్ఎస్ సర్పంచ్లను అభినందించిన సన్మానించిన లింగాల కమల్ రాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠ పెంచిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. మధిర మండలములో నూతనముగా బిఆర్ఎస్ సర్పంచ్ లుగా గెలుపొందినటువంటి జాలిముడి సర్పంచ్ శీలం కోటేశ్వరి భర్త కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ యరమల మానస భర్త సైదిరెడ్డి,రొంపిమళ్ళ సర్పంచ్ బాజినేని మల్లేశ్వరి భర్త అంజనేయులు, ఉప సర్పంచ్ తల్లపురెడ్డి నాగేంద్ర భర్త శ్రీనివాస్ రెడ్డి, రాయపట్నం సర్పంచ్ కంచం గోపి, మాటూరు సర్పంచ్ రాయబారపు పుల్లారావు, వైస్ సర్పంచ్ పడిగల రమాదేవి గార్లను ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన వార్డు సభ్యులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల మరియు పట్టణ పార్టీ నాయకులు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపకుడు "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"...డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



తుంగతుర్తి ( శాలిగౌరారం),డిసెంబర్ 14,(వుదయం ప్రతినిధి):బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం రోజు ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... బహుజనులను ఏకం చేసిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, మహాత్మ జ్యోతిరావు పూలే కంటే ముందే బహుజన రాజ్యం ఏర్పాటు కోసం కృషి చేసిన మహావీరుడని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే 42 శాతం రిజర్వేషన్ అమలు విషయంలో ఆలస్యం చేస్తున్నదని, వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు.

# ఐదవ వార్డుకు ఏకగ్రీవంగా ఎన్నికైన "కొప్పు సైదులు"



తుంగతుర్తి (శాలిగౌరారం), డిసెంబర్ 14,(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఐదవ వార్డు సభ్యునిగా "కొప్పు సైదులు గౌడ్" ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యు డు గాదరి కిషోర్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

# మధిర వైపు చూస్తున్న కార్పొరేట్ సంస్థలు: మల్లు నందిని





మధిర టౌన్ డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన కార్పొరేట్ సంస్థలు మధిర పట్టణంలో వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. ఆదివారం పట్టణంలో వైరా రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్స్ షోరూమ్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నందిని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర పట్టణం కానీ విని ఎరగని రీతిలో అభివృద్ధి సాధిస్తుందని ఆమె తెలిపారు. మధిర ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాష్ట్రం నలుమూలల నుండి వివిధ కార్పొరేట్ సంస్థలు మధిరలో తమ తమ వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రముఖ కంపెనీలు తమ వ్యాపార సంస్థలకు చెందిన నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయటం వల్ల వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫ్యాషన్ షోరూమ్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదార్నాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్, విశాల్, వరుణ్, అరుణ్, కార్తీక్, కాసం పణిత్, కాసం సాయి కృష్ణ, యంసాని ప్రవీణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ వ్యాపారి కళ్యాణ పుల్లారావు, షేక్ జహంగీర్, కర్నాటి అశోక్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకోసం పనిచేసే వారిని గెలిపించండి:నున్నా నాగేశ్వరరావు(సీపీఎం జిల్లా కార్యదర్శి)



వేంసూరు,డిసెంబర్14(వుద యం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామంలో సీపీఎం బలపరిచిన సర్పంచ్ అర్వపల్లి నరసింహారావు,వార్డు సభ్యులు గెలుపు తథ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఆదివారం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న నున్నా మాట్లాడుతూ కమ్యూనిస్టులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై నేడు ఎంతైనా ఉందన్నారు.అనంతరం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా రాజీలేని పోరాటాలు చేసే సీపీఎం అభ్యర్థులను ప్రజలు పార్టీలకతీతంగా గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు.వ్యూహాత్మకంగా పని చేస్తే సీపీఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అర్వపల్లి నరసింహారావు వార్డు సభ్యులు గెలుపు ఖాయం అని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు పేర్కొన్నారు. ప్రతి వార్డుకు ప్రత్యేక బాధ్యుడును కేటాయించి పని చేయాలన్నారు.సమిష్టి కృషితోనే నా గెలుపు,వార్డు సభ్యుల గెలుపు సాధ్యమవుతుందని అందరూ కష్టపడి పని చేయాలని సర్పంచ్ అభ్యర్థి కామ్రేడ్ అర్వపల్లి నరసింహారావు తెలిపారు.ఈ సమావేశంలో: డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి,సీనియర్ నాయకులు అర్వపల్లి గోపాలరావు,కొత్తా సత్యనారాయణ,మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,అర్వపల్లి వెంకటేశ్వరరావు,జగం వెంకటేశ్వరరావు,గోదా మధు,నున్నా సత్యం తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ వద్ద పేదలకు అన్నదానం



హైదరాబాద్ : హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పిల్లర్ మాత ఫౌండేషన్, పోస్టినా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యం లో సెమీ క్రిస్మస్ సందర్భంగా గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి. జగదీష్ కుమార్ సిహెచ్ . కళ. జోశ్విన్, లతా బాయ్, కవిత, ఆనంద మురళి,
లావణ్య, రాణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. స్పాన్సర్ కళ , వినయ్ మని సూర్య పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు.

# కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్స్ మల్లాది వాసు,సవిత



మధిర, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) స్థానిక చెరువు కట్టపై కొలువు తీరిన శ్రీ కట్ట మైసమ్మ,పోతురాజుల అమ్మవారికి ప్రముఖ వ్యాపారస్తులు మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు, సబితాదంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మల్లాది వాసు మాట్లాడుతూ మధిర పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, సూరంశెట్టి కిషోర్, అట్లూరి సాంబిరెడ్డి, పాగి బాలస్వామి,పల్లపోతు ప్రసాద రావు, వనమా కిరణ్, జింకల కోటేశ్వరావు,చుక్కా రాంబాబు, ఆవుల సంతోష్ కుమార్, అబ్దుల్ హనీఫ్, వందనపు శ్రీనివాసరావు, వేమకల ఉపేంద్ర, బుసా కోటేశ్వరావు ,శాఖముడి బ్రహ్మయ్య, దాచేపల్లి రాము, వట్టె సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాం...కట్ట వెంకట్ రెడ్డి



తుంగతుర్తి(శాలిగౌరారం), డిసెంబర్ 14,(వుదయం ప్రతినిధి):బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని శాలిగౌరారం బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకటరెడ్డి అన్నారు. ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులలో అడ్లూరు గ్రామ సర్పంచిగా గెలిచిన కట్టలక్ష్మి-వెంకట్ రెడ్డి తోపాటు 8 వార్డులను బిఆర్ఎస్ గెలిపించుకోవడం జరిగింది. గెలిచిన సర్పంచ్ కట్ట లక్ష్మితో పాటు వార్డు సభ్యులు "కొప్పు సైదులు", కదారి జానమ్మ , ఉబ్బని సంతోష , నిమ్మన గోటి మత్స్యగిరి, కడమంచి వెంకన్న , పోలే వినోద్, దొనకొండ వెంకన్న, పర్వతం నాగమ్మను కట్ట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధ వెంకన్న, బిళ్ళ కంటి శ్రీను, కొప్పు ఎల్లయ్య, కదారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు మీద కోపం మీద కానీ... వ్యతిరేకంగా కానీ పార్టీ మారలేదు

హైదరాబాద్ . జగ్గారెడ్డి అసలు పార్టీ ఎందుకు మారాడు అనేది ఎవరికి తెలియదు హరీష్ రావు మీద కోపం మీద కానీ... వ్యతిరేకంగా కానీ పార్టీ మారలేదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గ రెడ్డి స్పష్టం చేసారు.గాంధీ భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూనేను పార్టీ విడటానికి.. హరీష్ రావు కి సంబంధం లేదు.. కారణం కూడా కాదు..హరీష్ రాజకీయం వేరు.. జగ్గారెడ్డి రాజకీయం వేరని, రాజకీయంగా ఎప్పుడైనా ఘర్షణ ఉంటది కవిత ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు.. కవిత సోషల్ మీడియా టీం.. మళ్ళీ రిపీట్ చేయకండి అని జగ్గ రెడ్డి హెచ్చరించారు.కవిత.. కేసీఆర్ కూతురు కాబట్టి లీడర్ అయ్యింది.నేను వ్యక్తిగతంగా ఎదిగిన వాణ్ణిమీ పంచాయతీ లో మమ్మల్ని ఎందుకు ఇరికిస్తున్నావుకాంగ్రెస్ లో చేరడానికి కారణం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ నా రాజకీయం నచ్చి నా మిత్రుడు కుసుమ కుమార్ తో కబురు పంపించారు. మున్సిపల్ ఎన్నికల్లో జగ్గారెడ్డి నీ తట్టుకోలేం అని మా జిల్లా నాయకులు వైఎస్ కి చెప్పారు . మున్సిపాలిటీ లు గెలుచుకోవడం కోసం అప్పట్లో ఎస్పి గా వ్యాస్ ను సంగారెడ్డి లో పోస్టింగ్ ఇచ్చారు . నన్ను హౌస్ అరెస్ట్ చేశారు..కోపం తోటి జనం బూత్ ల మీద పడ్డారు.. గెలిపించాం . అప్పుడు వైఎస్ఆర్ దగ్గరికి తీసుకెళ్లాడు జెట్టి కుసుమ . ఇష్టపూర్వకంగా పార్టీలోకి రా.. ఐఐటీ..ఫోర్ లైన్ హైవే ఇస్తా వచ్చేయ్ అని వైఎస్ఆర్ చెప్పారు . కానీ ఐఐటీ అంటే ఎప్పుడూ నాకు తెలియదు . హరీష్ రావు పై కోపం తో టిఆర్ఎస్ ను వదిలేయలేదు వైఎస్ఆర్ ఐఐటీ.. ఫోర్ లైన్ హైవే ఇస్తా అన్నారని కాంగ్రెస్ లోకి వచ్చా ఐఐటీ కోసం 600 ఎకరాలు భూమి ఉందా అని వైఎస్ఆర్ వైఎస్ఆర్ అడిగారు . రైతులకు అడిగినంత పరిహారం ఇచ్చి భూములు తీసుకున్నాం . ఐఐటీ ఇస్తా దాని దగ్గర భూమి కొను అని కూడా చెప్పారు వైఎస్..కానీ భూమి వద్దు ఐఐటీ ఇవ్వండి అని చెప్పిన అప్పుడు ఐఐటీ.. కంది లో ప్రకటన చేశారు వైఎస్ఆర్ కెసిఆర్ కూతురికి అవగాహన లేదు.. ఆలోచన లేదు. ఎందుకు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారో తెలియదు నాకు కవితకు అప్పుడు రాజకీయాల్లో అ ఆ లు కూడా తెలియదు కదా..?. కేసీఆర్..చంద్ర బాబు కూడా కాంగ్రెస్ నుండి బయటకు వెళ్లిన వాడే. కాంగ్రెస్ అనే సముద్రంలో కలిసిన నది లాంటి వాడే జిల్లాలో రాజకీయంగా హరీష్..జగ్గారెడ్డి మధ్య వార్ నడుస్తూనే ఉంటదినేను రాహుల్ గాంధీ సభ పెడితే హరీష్ రావు ను కేసీఆర్ పిలిచి తిట్టిండుఅందుకు నెక్స్ట్ ఎన్నికల్లో నన్ను హరీష్ ఒడగొట్టాలని చూశాడు నేను డైరెక్ట్ రాజకీయం చేస్తాహరీష్ రావు వెనక నుండి పొడుస్తడు నేను డైరెక్ట్ రాజకీయం చేస్తాహరీష్ రావు వెనక నుండి పొడుస్తడు సీఎం అవుతా అని ఎవరైనా అంటే నాకు సిగ్గు అవుతుంది ఏం అనుకుంటున్నారో చిరాకు వస్తుంది అలాంటి మాటలు చూస్తుంటే.

# మధిర సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం.



మధిర,డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో జమ్ముల కోటేశ్వరరావు గారి మనవరాలు లక్ష్మీ నైనిక మొదటి పుట్టినరోజు సందర్భంగా జమ్ముల కావ్య,అల్లుడు సాయి కిరణ్ గార్ల కుమార్తె వారి ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని నిస్సి హరిణి ఆధ్వర్యంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని అనాధలకు, వృద్ధులకు,మతిస్థిమితం లేని వారికి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధిరసేవాసమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలు నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం జరిగిందన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు, పెళ్లిరోజులు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు,సామినేని రామనాథం, చెడే రామ కోటేశ్వరరావు,వందనపు శ్రీనివాసరావు,నేరెళ్ల శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్,దాచేపల్లి రాము,బాణాల శంకరాచారి,జల్లా రాధాకృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

ఇండ్ల స్థలాల పై కొత్త విధానం తేవాలి

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా 3వ మహాసభ ఏకగ్రీవ తీర్మానం





హైదరాబాద్ : జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఆడహాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం మల్కాజ్గిరి నేరేడుమెట్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుమ్మడి హరిప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ, జర్నలిస్టులు అందరిదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తేవాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కేంద్రం వెంటనే 29 చట్టాల స్థానే కోడ్లను తేవడాన్నీ ఖండించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాసిన బాధ్యత ఉందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి సలీమ మాట్లాడారు. గత కార్యక్రమాల నివేదికను గుమ్మడి హరిప్రసాద్ ప్రవేశపెట్టారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బానోతు రవి, పి మోహన్ రెడ్డి, కొండ స్వామి , జి రోజా రాణి తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పి మల్లేశ్, ఉపాధ్యక్షులుగా జి రోజా రాణి, ఎం రామ్ బాబు, నరేంద్ర, కార్యదర్శిగా బానోతు రవి, సహాయ కార్యదర్శులుగా ఐ సత్యనారాయణ, సింగం రాజు, జె సుధాకర్,

కోశాధికారిగా మధు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, పాండు, హుస్సేన్, రజనీకాంత్, మహేందర్, పి నరసింహమ్మ, ది అరుణ్ కుమార్, ఏ విష్ణు, సిహెచ్ నరసింహ, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రెడ్డి, పి కిరణ్, బి చైతన్య రెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా వినోద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుమ్మడి హరిప్రసాద్, బాలు, ఎస్ రాజేంద్ర ఎన్నికయ్యారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత పోలింగ్ ను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.

రంగారెడ్డి జిల్లా ,డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): ఆదివారం రంగారెడ్డి జిల్లాలో రెండవ విడుతలో 7 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, ముడిమ్యాల, పొత్ గల్, షాబాద్, సర్దార్ నగర్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఓటర్ జాబితా ప్రకారం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా విధులు నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

# సింగారంలో ఓటు వేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ ,డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి):**రెండో విడత ఎన్నికలు జరిగే నారాయణ పేట మండలంలోని సింగారం గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 25 వ పోలింగ్ కేంద్రంలో పదో వార్డు బూత్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సరిగ్గా ఉదయం 8:25 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ నేరుగా బూత్ లోకి వెళ్ళి ఓటు వేశారు. అనంతరం అక్కడున్న పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ సరళిని పరిశీలించారు. సింగారం గ్రామ మలుపు దారిలో గల కలెక్టర్ బంగ్లా సింగారం పరిధిలోని కౌరంపల్లి శివారులో ఉండటంతో కలెక్టర్ ఓటు సింగారం గ్రామంలో నమోదైంది. ఈ మేరకు కలెక్టర్ ఆదివారం తన ఓటు హక్కును సింగారం పోలింగ్ కేంద్రంలో వినియోగించుకున్నారు.రెండో విడతలో దామర గిద్ద,నారాయణ పేట,ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో ఎన్నికల పోలింగ్ జరుగుతోందని, జిల్లా కలెక్టరేట్ నుంచి వెబ్ క్యాస్టింగ్ ద్వారా తాము పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్నామని, అంతటా ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. తాను కూడా ఇక్కడి సింగారం గ్రామంలోని పదో వార్డు పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని మీడియాకు తెలిపారు.

# నేడు అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



**నారాయణపేట టౌన్ డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి):** పట్టణంలోని యాద్గిర్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి వారి దేవాలయ 11 వార్షికోత్సవ వేడుకలను గురుస్వాములు అయ్యప్ప స్వాములఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గందె చంద్రకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ పూర్ణ పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి ఉత్సవమూర్తులు, కలశం ఊరేగింపు బారంబావి శివాలయం నుండి పేట తుళ్ళి ఆటలతో అయ్యప్పస్వామి దేవాలయం వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో భజన సంకీర్తనలతో 18 మెట్ల మహా పడిపూజ మహా అభిషేకం , నైవేద్యం మహా మంగళహారతి అన్నప్రసాదవితరణ ఉంటుందని అయ్యప్ప స్వాములు పుర ప్రజలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## మూడో విడత ఎన్నికల విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ ,డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి) : ఈ నెల 17న జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తప్పక హాజరు కావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈనెల 17న జిల్లాలోని మక్తల్,మాగనూరు, కృష్ణ నర్వ ఊట్కూర్ మండలాలలో జరిగే ఎన్నికల విధులకు విధిగా హాజరు కావాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి హాజరు కాకపోతే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.

# ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ ,డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి):** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న కోయిలకొండ మండలం ల రాంపూర్, గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల , పారుపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోయిలకొండ మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హన్వాడ మండలం లో లింగన్నపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వేపూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హన్వాడ మండలంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మహిళా సంఘం భవనం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం,హాన్వాడ మండలం కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ, సాధారణ ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి, ఐ.ఏ.ఎస్ ఆదివారం పరిశీలించారు. మిడ్జిల్ మండలం లో మిడ్జిల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మున్ననూర్ గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,రాణి పేట గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రం భవనం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సైతం వారు పరిశీలించారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు దివ్యాంగులకు పోలీసుల సహాయం...





జగిత్యాల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది ఓటు వేసేందుకు వచ్చే వృద్ధులు వికలాంగులకు పోలీసు సిబ్బంది తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు వృద్ధులు ఓటు వేయడానికి రాగా వీల్ చైర్ ర్పోబెట్టుకొని పోలీస్ సిబ్బంది దిస్తున్న సహాయ సహకారాల పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# నేరెళ్ల గ్రామం సర్పంచ్ ఎన్నికల్లో జోరు పెరుగుతోంది

● బాల గౌడ్ ప్రచారానికి ఊహించని ప్రజా స్పందన




**ధర్మపురి, డిసెంబర్ 14(వుదయం విలేకరి):**స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తు న్న నేపథ్యంలో నేరెళ్ల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి మరింత స్పష్టమవుతోంది. గ్రామంలో ప్రతి వర్గానికీ చేరువై సేవలం దించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సర్పంచ్ అభ్యర్థి బాల గౌడ్ ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బాల గౌడ్ గడచిన రెండు రోజుల్లో గ్రామంలోని పలు వాడల్లో పాదయాత్ర నిర్వహించా రు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.బాల గౌడ్ పర్యటనను గ్రామస్తులు భారీగా స్వాగతించి,ప్రచా రంలో తనతో మహిళలు,యువ త, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొ నడం ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.ప్రజల పట్ల బాధ్యత తో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి అందించిన అభ్యర్థి గా బాల గౌడ్ పేరు వినిపిస్తోంది. ఒక సమస్య వచ్చినా, రాత్రి పగలు ఎలాంటి తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేవాడనే నమ్మకం గ్రామస్థులలో ఉంది. ప్రచారంలో బాలగౌడ్ మాట్లాడు తూ పదవిలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని,ప్రతి ఒక్కరికీ నేను ఎప్పటికీ అందుబాటులో ఉంటాను అని అన్నారు.మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం మీ ఆశీర్వాదం కోసం మీ ముందుకు వచ్చానని,సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామా న్ని ఆదర్శంగా మార్చేందుకు కట్టు బడి ఉంటాను అని వాగ్దానం చేశా రు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రధాన సౌకర్యాల విస్తరణ, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల మరమ్మతు, యువతకు ఉపాధి అవకాశాల పెంపు వంటి పలు ప్రణాళికలను బాల గౌడ్ వివరిం చారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు.ప్రజల మద్దతుతో ముందం జలో ఉన్న అభ్యర్థిగా బాలగౌడ్ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు.

# కత్తెరను ఓటెయ్యండి.. కష్టాలు తీరుస్తా.

• తాడిచెర్ల గ్రామ సర్పంచ్ బరిలో విద్యావంతుడు కేసారపు రవి విజయం దిశగా కేసారపు రవి



**మంథని డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి):** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఎన్నికల్లో ఆశీర్వదించాలని కేసారపు రవి తెలిపారు. తాడిచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నానని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కత్తెరకు ఓటేసి తనను గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. తొలిసారిగా ఎన్నికల బరిలోకి నిలుస్తున్నానని, గ్రామస్తుల మద్దతు కూడగట్టుకొని, తాడిచర్ల గ్రామ ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం కేసారపు రవికి అధికారులు కత్తెర గుర్తు కేటాయించారు. ఈ గుర్తు పై పోటీ చేస్తున్న రవి ప్రజలు తనను ఆదరిస్తే గ్రామంలో డేంజర్ నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటానని, ఏఎమ్మార్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు జీవో శాలరీలకు, డైలీ లేబర్ లకు ఎంప్లాయ్ కోడ్ ఇప్పిస్తానని హామీ ఇస్తున్నారు. గ్రామంలోని మహిళలకు స్వయం ఉపాధి మార్గాలను చూపించేందుకు ప్రణాళికలు ఉన్నాయని పేర్కొన్నారు. మంచినీటి సమస్య తీర్చడానికి కృషి చేస్తానని వెల్లడించారు. గ్రామంలో ప్రత్యేకంగా బోర్లు వేయించి కుళాయిల ద్వారా ఇంటింటికి నీటి సరఫరా చేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడానికి సైతం అంకితభావంతో కృషి చేస్తారని స్పష్టం చేశారు. సర్పంచిగా అవకాశం కల్పిస్తే గ్రామ సమగ్రాభివృద్ధికి చేస్తానని ఈ సందర్భంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు.

## ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు 60 వేల అల్యూమినియం టవర్ లాడర్ విరాళం.

**మధిర,డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి) :** ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ రోడ్‌లో ఉన్న మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్, ఫుట్‌బాల్ టర్ఫ్ కోర్టులో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆదర్శ స్పోర్ట్స్ మధిర పట్టణానికి చెందిన ఫౌండేషన్‌కు పుల్లఖండం వేంకట పురుషోత్తం అనసూయ మెమోరియల్ ట్రస్ట్, రూ.60,000 విలువైన 20 అడుగుల అల్యూమినియం టవర్ లాడర్‌ను విరాళంగా క్రీడా చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు గూడూరు కోటిరెడ్డి ద్వారా అందచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సంఘ



సేవకుడు అన్నం శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి లాడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధిలో ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు,పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, చందా సీతారాములు,గూడూరు కోటిరెడ్డి, కొందూరు శివప్రసాద్,బండి నరసింహా రావు, సుధాకర్, శ్రీహరి,సత్యనారాయణ రెడ్డి,జంగా కోటిరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పుల్లఖండం సత్యనారాయణ మూర్తి ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు చెందిన 22 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు.మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్ ఇన్‌చార్జీలు కళ్యాణపు ఆదర్శ్, శ్యాంబాబు,ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్ విరాళం అందించిన పుల్లఖండం వెంకట పురుషోత్తం అనసూయ మెమోరియల్ ట్రస్ట్‌కు, క్రీడా చేయూత ఫౌండేషన్‌కు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ఆదరణకు చివరి శ్వాస వరకు రుణపడి ఉంటా


**భూపాలపల్లి డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి):**గ్రామ ప్రజలు తన కుటుంబంపై చూపే ఆదరణ వెలకట్టలేనిదని చివరి శ్వాస ఉన్నంత వరకు మహాదేవపూర్ ప్రజలకు రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హసీనాబానొ అక్బర్ ఖాన్ అన్నారు ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలు తన కుటుంవానికి ఎంపీపీగా, సర్పంచ్ గా, జెడ్పిటిసిగా, రాజకీయంగా అవకాశాలు కల్పించారని ప్రజల ఆదరణకు నా చివరి శ్వాస ఉన్నంతవరకు తన కుటుంబం రుణపడి ఉంటుందని అన్నారు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మహాదేవపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తనను బలపరిచారని గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే మంత్రి శ్రీధర్ బాబు సాకారంతో గ్రామాన్ని సుందరవనంగా తీర్చిదిద్దుతానని తెలిపారు కుల మతాలకు అతీతంగా ప్రజలలో ఆదరణ ఉందని అది చూసి ఓర్వలేని ఇతర పార్టీలకు చెందిన వారు తమపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కులమతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా మాకు ఎన్నో పదవులు ఇచ్చారని వారి రుణం ఈ జన్మలో తీర్చుకోలేమని తెలిపారు.ప్రజలు అందరూ కలిసి మాకిచ్చిన ప్రతి అవకాశాన్ని మండల ప్రజల అభివృద్ధి కోసమే కృషి చేశామని తెలిపారు. గ్రామ మైసమ్మ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలతో పాటు తమ కుటుంబంపై ఉండడం వల్లనే గతంలో మహాదేవపూర్ సర్పంచ్ గా ప్రజలు అవకాశం ఇవ్వడంతో గ్రామంలో గ్రామదేవతలను ఏర్పాటులో భాగంగా బొడ్డురాయి ప్రతిష్ట కార్యక్రమంలో ఉపవాసముతో పాల్గొని అమ్మవారికి పూజలు చేశాననే విషయాన్ని



ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రజాదరణ చూసి ఓర్వలేకనే తన కుటుంబం పై దుష్ప్రచారాలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ప్రజలు గమనించి మరోసారి ప్రజలు అత్యధిక ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపియాలని గెలిచిన నాటి నుండి పుట్టిన ఊరును కన్నతల్లిలా భావిస్తానని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య– అనడమే కాదు..చేతల్లో చూపించారు – డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాపరులకు ముస్లిం సోదరుల బిక్ష ఏర్పాటు



**వరంగల్, డిసెంబర్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :** హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనడమే కాదు..చేతల్లో చూపించారు వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయూబ్. గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్ కాశీబుగ్గలో ఆదివారం అయ్యప్ప స్వామి దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజలకు ఆ అయ్యప్ప స్వామి ఆశీసులు ఉండాలని హిందూ, ముస్లిం భాయ్ బాయి అనే సోదరభావంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఏర్పాటుచేసిన అన్నదానం కాంగ్రెస్ పార్టీ యొక్క లౌకికవాదానికి నిదర్శనమని అన్నారు. తదనంతరం నల్లగొండ రమేష్, మాట్లాడుతూ సోదరుడు అయూబ్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇది కులమతాలకు అతీతంగా ఒక సంకేతం అని ముస్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చాలా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, యువజన విభాగ అధ్యక్షులు కొరివి పరమేష్, తూర్పు సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ కోదాటి అనిల్, గోరంటలు రాజు, 21వ డివిజన్ సీనియర్ నాయకులు హాజం,ఆలయ అధ్యక్షులు నూతన ఏకాంబరం, కాశీబుగ్గ నాయకులు సతీష్, అయ్యప్ప భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమూర్తి, ఇమ్రాన్, సునీల్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే సంజయ్ రాధిక దంపతులు



జగిత్యాల డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తన స్వగ్రామమైన అంతర్గంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ రాధిక దంపతులు

# బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంత కుమార్ సన్మానం



**ఊర్కొండ ,డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి):**ఈరోజు పాలమూరులో బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంత కుమార్ చేతుల మీదుగా నర్సంపల్లి మాజీ సర్పంచ్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగులు దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఉరుకొండ మండలంలోని. ఉర్కొండపేట నర్సంపల్లి ఇప్పపాడు మాదారం బొమ్మరాజు పల్లి గ్రామాలలో వార్డ్ మెంబర్లుగా గెలిచి. సర్పంచులుగా పోటీ చేసిన వారిని గెలిసినా వారిని సత్కరించిన తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంత కుమారు . శాంత కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో వార్డ్ మెంబర్లకు తెలిసినవారు అభివృద్ధి కోసం కృషి చేయాలని అలాగే నరేంద్ర మోడీ గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులు గురించి వివరించి గ్రామ అభివృద్ధికి పాటుపడే విధంగా పనిచేయాలని. మోడీ సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులకు ఉపసర్పంచులకు వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం చేసినారు BJYM BJP నాయకులు.మండలంలోని గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# కోట) గ్రామ సర్పంచు ను సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి):** మండల పరిధిలోని కొట్ర గ్రామ నూతన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన షాంపూరి శారద చెన్నయ్య ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన షాంపూరి షాంపూరి శారద చెన్నయ్య ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మక్తల్ మండలంలో జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**మక్తల్ ,డిసెంబర్ 14( వుదేయం ప్రతినిధి):**మక్తల్ మండలం ముస్లాయిపల్లి, గడ్డంపల్లి, అనుకొండ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలితమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఇంటింటి ప్రచారంలో గ్రామస్తులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డంపల్లి హనుమంతు, గడ్డంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ ప్రాచారం లో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను ఎన్నుకొని వాకిటి శ్రీహరి నాయకత్వాన గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని వాకిటి లలితమ్మ పిలుపునిచ్చారు.

## సింగారం సర్పంచ్ గా నాగిరెడ్డి ఘనవిజయం



**నారాయణపేట డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి):** నారాయణపేట మండలం సింగారం పంచాయితీ కి ఆదివారం జరిగిన ఎన్నికల్లో బిజెపి బలపరిచిన కొత్త కాపు నాగిరెడ్డి ఘన విజయం సాధించారు.ప్రత్యర్థి సుధాకర్ రెడ్డి పై 159 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన అందరికీ మద్దతు ఇచ్చి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజల విశ్వాసం మమ్ము చేయనని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా అభిమానులు నాగిరెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి):**2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు.

# అవకాశంఇవ్వండి..



◆ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**పెద్దవంగర(కొడకండ్ల), డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి):**
నీలిబండ తండా సర్పంచిగా అవకాశం ఇస్తే మండలంలో తండాను అన్ని రంగాలలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని గుగులోతు రాకేష్ అన్నారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**
ప్రజా సమస్యల పరిష్కారం, స్వచ్ఛమైన రాజకీయ వాతావరణం, గ్రామ అభివృద్ధి నా లక్ష్యం. తండా సమస్యలపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది. మీ సహకారంతో తండ అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో గ్రామానికి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి రోడ్డు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు చేపడతానని ఇంద్రమ్మ గృహాలకు సంబంధించి అర్హులైన వారందరికీ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును తన ప్యానెల్ వార్డు మెంబర్ అభ్యర్థులకు సర్పంచ్ గా నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# సర్పంచ్ అభ్యర్థి సోమయ్యయాదవ్ ప్రచారం జోరు

**ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బసనబోయిన సోమయ్యయాదవ్ బ్యాటు గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి విస్తృతంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఒక్కసారి సర్పంచిగా నాకు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఇంటిల్లిపాదికి తెలుపుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ, ఈనెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులను కార్యకర్తలను రైతులను ప్రజలను మహిళలను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



◆ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ

**నారాయణపేట డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి)**
ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. ఆదివారం నారాయణపేట లో అనారోగ్యంతో బాధపడుతున్న పూరి కవిత చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 25వేల 5వందల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కవిత కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడానికి సహకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్,కోశాధికారి హనుమంతుని,బిజెవైఎం జిల్లా నాయకులు కే.శ్రీనివాస్,పట్టణ బి జె వై ఎం అధ్యక్షుడు మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత పేట జిల్లా పంచాయతీ ఎన్నికల్లో 72. 34 శాతం పోలింగ్

**నారాయణపేట, డిసెంబర్ 14(వుదయం ప్రతినిధి):**
నారాయణపేట జిల్లా లో ఆదివారం రెండో విడత పంచాయితీ ఎన్నికలు జరిగాయి.రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో జిల్లాలోని ధన్వాడ, మరికల్, దామరిగిద్ద, నారాయణపేట నాలుగు మండలాల్లో పంచాయితీ ఎన్నికలు జరిగాయి.నాలుగు మండలాల్లో మొత్తం లక్షా50వేల 318 మంది ఓటర్లు ఉండగా అందులో లక్షా 8వేల743 మంది ఓటు హక్కు విని యోగించుకావడంతో 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది. కాగా మండలాల వారీగా పరిశీలిస్తే దామరిగిద్ద మండలంలో 39,812 ఓట్లకు 32,331 ఓట్లు పోల్ అయి 81.21 శాతం,దనవాడ మండలంలో 30,019 ఓట్లకు 21,026 ఓట్లు పోల్ అయి 70.04 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే మారికల్ మండలంలో 33,444 ఓట్లకు 25,924 ఓట్లు పోల్ అయి 77.52 శాతం,నారాయణపేట మండలం లో 47,043 ఓట్లకు 29,462 ఓట్లు పోల్ అయి 62.63 శాతం పోలింగ్ నమోదు అయింది.మొత్తానికి ఉదయం చలి తీవ్రత కారణంగా మందకొడిగా సాగిన పోలింగ్ చలి తీవ్రత తగ్గగానే పోలింగ్ పుంజుకుని పోలింగ్ ముగిసే వరకు 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది.గ్రామాల్లో పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ జరిగింది. వృద్ధు లు,వికలాంగులు ట్రైస్కిల్ పై వచ్చి ఓటు హక్కు విని యోగించుకోవడం విశేషం.




## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల మండలం నాగారం, వెల్లంపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం పరిశీలించారు. వార్డుల వారీగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పోలింగ్ ప్రక్రియను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాగారంలో ఎంతమంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని ఇన్స్పెక్టర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కౌంటింగ్ టేబుల్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ ను భద్రపరచడంలో రిటర్నింగ్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, పోలింగ్ వివరాలను ఎంపీడీవో విమల కలెక్టర్ కు వివరించారు. పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఏసిపి సతీష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


## బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థుల విస్తృత ప్రచారం

- గ్రామంలో కొనుగోలు కేంద్రాల వద్ద ప్రచారం.
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి.



ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ప్రచారంలో భాగంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రాగంపేట, కొత్తూరు, ఖానాపురం, బుధరావుపేట, అశోక్ నగర్, అయోధ్యనగర్, చిలుకమ్మనగర్ గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు రాధారపు అశోక్, రొడ్డ శ్రీకాంత్, శ్రీరామోజు ఉమ, గుడిపూడి ప్రకాష్, అజ్మీరా వినోద్, ఎండీ సుల్తానా, అజ్మీరా వీరమ్మతోపాటు వార్డు సభ్యులతో నాయకులతో కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు హమాలీలకు కూలీలకు ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి గ్రామంలో అర్హులైన రైతులందరికీ పిఎం కిసాన్ నిధుల గురించి, ముద్రలోన్ల గురించి, గ్రామాలలోని సిసిరోడ్ల నిర్మాణాలుగానీ, స్మశాన వాటిక నిర్మాణాలుగాని డంపింగ్ యార్డ్ల నిర్మాణాల కోసం నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులేనని ప్రతి ఇంటింటి వ్యక్తులకు తెలుపుతూ, ఈనెల 27న జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులకు వార్డు సభ్యులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డివిజన్ మండల గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశంఇవ్వండి..



- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

పెద్దవంగర(కోడకండ్ల), డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): నీలిబండ తండా సర్పంచిగా అవకాశం ఇస్తే మండలంలో తండాను అన్ని రంగాలలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానని గుగులోతు రాకేష్ అన్నారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

ప్రజా సమస్యల పరిష్కారం, స్వచ్ఛమైన రాజకీయ వాతావరణం, గ్రామ అభివృద్ధి నా లక్ష్యం. తండా సమస్యలపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది. మీ సహకారంతో తండ అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో గ్రామానికి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి రోడ్డు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు చేపడతానని ఇంద్రమ్మ గృహాలకు సంబంధించి అర్హులైన వారందరికీ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును తన ప్యానెల్ వార్డు మెంబర్ అభ్యర్థులకు సర్పంచ్ గా నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య వెంకన్న ప్రచారం జోరు




ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని వేపచెట్టుతండా గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య వెంకన్న బ్యాటు గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గత సర్పంచిగా మన గ్రామంలోని నా భార్య భూక్య పద్మావతి చేసిన అభివృద్ధి పనులను తండాల ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రైతుల పంటలకు కావలసిన యూరియాను అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని యూరియా బస్తాల టోకెన్ల కోసం యూరియా బస్తాల కోసం రైతుల ధాన్యం బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వం పెడుతున్న బాధలను ఇంటింటికి వివరిస్తూ ఈ నెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచిగా నన్ను నా ప్యానల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులను కార్యకర్తలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ జీవనానికి భరోసా

- ఆర్ట్స్ కళాశాలలో న్యాచురల్ ఉత్పత్తుల సంత ముగింపు వేడుక



హనుమకొండ, డిసెంబర్ 14 (వుదయం జిల్లా ప్రతినిధి) : ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన 3 రోజుల న్యాచురల్ సేంద్రియ ఉత్పత్తుల సంత ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి సిటీ స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించిచారు. సేంద్రియ ఉత్పత్తుల, వివరాలను ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన జీవనానికి సేంద్రియ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ స్టాల్ నిర్వాహకులను అభినందించారు.చిన్నారుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందించేందుకు సామాజికవేత్త, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ పాఠశాలలలో నిర్వహిస్తున్న "చిన్నారులకు చిరుధాన్యాలతో చిరుతిళ్లు" కార్యక్రమ వివరాలను అడిషనల్ కమిషనర్ జితేందర్ రెడ్డి తెలుసుకొని, ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. చిన్న వయసు నుంచే చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్య భద్రత కలుగుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులు భయ్య సారయ్య ముఖ్యఅతిథిని ఘనంగా అభినందించారు. సంత విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ సారయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వాహకులు అడిషనల్ కమిషనర్ జితేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఆదరించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి గారే విజయలక్ష్మి శంకర్




జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి): ఆదరించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా అని పలుగుల, కుంట్లం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గారే విజయలక్ష్మి శంకర్ ఓటర్లను అభ్యర్థించారు ఆదివారం గ్రామంలో వార్డ్ మెంబర్ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇంటిల్లిపాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడతు ఈనెల 17వ తేదీన జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో నన్ను నా వార్డు సభ్యులను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్రజలను కోరారు. తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల తోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఓటర్కు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తా ఆశీర్వదించండి

- బీజేపీ సర్పంచ్ అభ్యర్థి చాగర్ల రమాదేవి రవీందర్



జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి): ప్రజాల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తా ఆశీర్వదించండి అని బీజేపీ పార్టీ మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి చాగర్ల రమాదేవి రవీందర్ అన్నారు ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మహదేవపూర్ లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ తరపున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తనను బలపరిచారని ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,గ్రామపంచాయితీ కి వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వనివే అని ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ నాయకుల మోసపూరితమైన మాటలు నమ్మొద్దని, మహాదేవపూర్ ను అభివృద్ధి చేయాలన్న, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న అది బీజేపీ తోనే సాధ్యం అని, బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,ప్రజలను అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమైంది.హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో, ఐనవోలు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాగుతుండగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. వార్డులు, సర్పంచులకు వచ్చిన ఓట్లను ఎన్నికల అధికారులు కౌంటింగ్ చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు, అభ్యర్థుల తరపున హాజరైన ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాగుతుండగా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ధర్మసాగర్ లో డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఎంపీడీవో అనిల్ కుమార్, తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించగా, ఐనవోలులో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఇతర అధికారులు ఉన్నారు.

## రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి): రహదారులపై వరి ధాన్యం అరబెట్టడం హార్వెస్టర్లను రోడ్లపై పార్క్ చేయడం ప్రమాదకరం అని దానివల్ల ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశాలుంటాయని రైతులందరూ గమనించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ, కొంతమంది రైతులు వరి ధాన్యాన్ని రహదారులపై అరబెట్టడం వల్ల రహదారులు ఇరుకుగా మారి, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు గమనించలేక ప్రమాదాలు జరిగే అవకాశముందని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈ విధమైన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు.రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. కావున రైతులు గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను మాత్రమే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రోడ్లపై హార్వెస్టర్లను పార్క్ చేయడం వలన చలికాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విధంగా రహదారులపై వాహనాలు, హార్వెస్టర్లు పార్క్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ప్రజల భద్రతకు సహకరించాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి): జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ 2వ విడత సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఆదివారం జిల్లాలోని భూపాలపల్లి, చిట్యాల, పలిమెల, టేకుమట్ల మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటలకు 26.40 శాతం, 11 గంటలకు 62.37 శాతం, మధ్యాహ్నం 1 గంటకు వరకు 84.14 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం 82,728 మంది ఓటర్లకు గాను 70,526 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొత్తంగా 85.25 శాతం పోలింగ్ నమోదు జరిగినట్లు ఆయన వెల్లడించారు. మండలాల వారీగా నమోదైన పోలింగ్ శాతం భూపాలపల్లి 83.24 శాతం,చిట్యాల - 84.55 శాతం,పలిమెల - 86.38 శాతం,టేకుమట్ల - 88.72 శాతం,పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

## సర్పంచి అభ్యర్థిల గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే దొంతి రోడ్ షో కార్యక్రమాలు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు.



ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రోడ్డు షో కార్యక్రమాలను ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మండల కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలిపారు. ఎమ్మెల్యే దొంతి సోమవారం మండలంలో నిర్వహించే రోడ్ షో పర్యటన వివరాలు ఉదయం 7 గంటలకు అయోధ్యనగర్, 7:30కి అశోకనగర్, 8:30కి మనుబోతులగడ్డ, 9 గంటలకు బండమీదమామిడితండా,9:30కి బుధరావుపేట, 10 గంటలకు ధర్మరావుపేట, 11:30కి మంగలవారిపేట, మధ్యాన్నం 12గంటలకు మండల కేంద్రంలో రోడ్డు షో కార్యక్రమాలను ఎమ్మెల్యే నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు తెలుపుతూ, ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయా గ్రామాల నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలిపారు.

## మండలంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది ప్రచార వివరాలు

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనరసయ్య.



ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం రోడ్డు షోలు నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది పర్యటన సోమవారం ఉదయం 600 లకు రంగాపురం.630కుకొత్తూరు. 700కు ఖానాపురం.730కు బుధరావుపేట. 800కు ధర్మారావుపేట.830కు బాలుతండా.900కు కొడితిమాటుతండ. 930కు భద్రుతండ.1000కు వేపచెట్టు తండ.1030కు మంగళవారి పేట.1100కు మనుబోతులగడ్డ. 11 30కు బండమీదిమామిడి తండ.1230కు చిలుకమ్మనగర్.100కు అశోక్ నగర్.130కు 300కు చిలుకమ్మా తండ. 345కు అయోధ్య నగర్ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే పెద్ది విస్తృత ప్రచారం రోడ్డు షో రూమ్ నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు తెలుపుతూ ఆయా గ్రామాలలోని ఆయా టైం ప్రకారం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు మహిళలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ కర్తలను రైతులను మహిళలను కోరారు..

## రెండో విడత పేట జిల్లా పంచాయతీ ఎన్నికల్లో 72. 34 శాతం పోలింగ్



నారాయణపేట, డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి); నారాయణపేట జిల్లా లో ఆదివారం రెండో విడత పంచాయితీ ఎన్నికలు జరిగాయి.రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో జిల్లాలోని ధన్వాడ, మరికల్, దామరిగిద్ద, నారాయణపేట నాలుగు మండలాల్లో పంచాయితీ ఎన్నికలు జరిగాయి.నాలుగు మండలాల్లో మొత్తం లక్షా50వేల 318 మంది ఓటర్లు ఉండగా అందులో లక్షా 8వేల743 మంది ఓటు హక్కు విని యోగించుకావడంతో 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది. కాగా మండలాల వారీగా పరిశీలిస్తే దామరిగిద్ద మండలంలో 39,812 ఓట్లకు 32,331 ఓట్లు పోల్ అయి 81.21 శాతం,దనవాడ మండలంలో 30,019 ఓట్లకు 21,026 ఓట్లు పోల్ అయి 70.04 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే మారికల్ మండలంలో 33,444 ఓట్లకు 25,924 ఓట్లు పోల్ అయి 77.52 శాతం,నారాయణపేట మండలం లో 47,043 ఓట్లకు 29,462 ఓట్లు పోల్ అయి 62.63 శాతం పోలింగ్ నమోదు అయింది.మొత్తానికి ఉదయం చలి తీవ్రత కారణంగా మందకొడిగా సాగిన పోలింగ్ చలి తీవ్రత తగ్గగానే పోలింగ్ పుంజుకుని పోలింగ్ ముగిసే వరకు 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది.గ్రామాల్లో పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ జరిగింది. వృద్ధు లు,వికలాంగులు ట్రైస్కిల్ పై వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం.

## సర్పంచ్ అభ్యర్థి సోమయ్యయాదవ్ ప్రచారం జోరు



ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో నిస్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బసనబోయిన సోమయ్యయాదవ్ బ్యాటు గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి విస్తృతంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఒక్కసారి సర్పంచిగా నాకు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఇంటిల్లిపాదికి తెలుపుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ, ఈనెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులను కార్యకర్తలను రైతులను ప్రజలను మహిళలను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ

నారాయణపేట డిసెంబర్ 14( వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. ఆదివారం నారాయణపేట లో అనారోగ్యంతో బాధపడుతున్న పూరి కవిత చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 25వేల 5వందల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కవిత కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడానికి సహకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్,కోశాధికారి హనుమంతుని,బి జె వై ఎం జిల్లా నాయకులు కే.శ్రీనివాస్,పట్టణ బి జె వై ఎం అద్యక్షుడు మణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ప్రజలు అవకాశం ఇస్తే గ్రామాన్ని తీర్చిదిద్దుతా

- ఖానాపురం బిజెపి సర్పంచ్ అభ్యర్థి శ్రీకాంత్ ప్రచారం విస్తృతం.




ఖానాపురం, డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి): ఒక్కసారి ఖానాపురం గ్రామ ప్రజలు బిజెపి సర్పంచ్ అభ్యర్థి బ్యాటు గుర్తుకు అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మన గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని భారతీయ జనతా పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రొడ్డ శ్రీకాంత్ గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామంలోని వార్డు సభ్యులతో గ్రామస్తులతో బిజెపి నాయకులతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా గ్రామానికి వచ్చే నిధుల గురించి ప్రతి ఓటరుకు ప్రతి ఇంటి వ్యక్తులకు వివరిస్తూ, ఈ నెల 17న నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా నాకు నా ప్యానల్ గ్రామస్తులు మంచి మనసుతో ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను నాయకులను కార్యకర్తలను మహిళలను రైతులను అనుబంధ సంఘాలను కోరుతున్నట్టు బిజెపి సర్పంచ్ అభ్యర్థి శ్రీకాంత్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చేకూర్తి గౌరీ శ్రీనివాస్ జోరుగా ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చేకూర్తి గౌరీ శ్రీనివాస్ వార్డు సభ్యుల తోపాటు నాయకులతో కలిసి ఆదివారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రైతుల పంటలకు కావలసిన యూరియాను అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని యూరియా బస్తాల టోకెన్ల కోసం యూరియా బస్తాల కోసం రైతుల ధాన్యం బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వం పెడుతున్న బాధలను ఇంటింటికి వివరిస్తూ ఈ నెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న సర్పంచిగా నన్ను నా ప్యానల్ను ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పల్లె సర్పంచ్‌గా చిర్ర అనిత రాజయ్య గెలుపు



పరకాల డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి); పరకాల మండలంలోని కామరెడ్డి పల్లి గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిర్ర అనిత రాజయ్య 95 ఓట్ల అధిక మెజారిటీతో కామారెడ్డి పల్లె గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..** తన మీద నమ్మకంతో తనను గ్రామ ప్రజలంతా నమ్మి తన విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు మిత్రులకి శ్రేయోభిలాషులకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూ౦ అశోక్

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి): 17 వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బేగ్లూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఆకుల రాజయ్య ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు కట్కూ౦ అశోక్ ప్రజలను కోరారు ఆదివారం బేగ్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థితో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ రాజయ్య ను గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సర్పంచ్ అభ్యర్థి రాజయ్య ప్రజలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటాడనీ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహాయ సహకారాల తో బేగ్లూర్ గ్రామంను అభివృద్ధి చేస్తాడని డిసెంబర్ 17 న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ 2కె రన్‌కు విశేష స్పందన






**ప్రొద్దుటూరు, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** వికసిత్ భారత్ లో భాగంగా ఫిట్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ద్వారా శ్రీ రామచంద్ర మిషన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి మరియు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ ను ప్రొద్దుటూరు డిఎస్పి పూతి భావన, మునిసిపల్ కమిషనర్ చింత రవిచంద్ర రెడ్డిలు జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి భావన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫారెస్ట్ బై హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిషేధం ద్వారా పర్యావరణ పరిరక్షణ కొరకు సమాజానికి ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలని సమున్నత ఆశయం ఆదర్శనీయమని ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రామచంద్ర మిషన్ రోటరీ సంస్థలు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు సహకరించిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. కమిషనర్ రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనుగడకు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ప్రతి ఒక్కరం మన వంతు కర్తవ్యం గా మొక్కల పెంపకం చేపట్టడమే కాకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుటకు ప్రజలలో అవగాహనను పెంచే దిశగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడం మనందరి ధర్మమని ధర్మ మార్గంలో భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని మనిషి మనిషిగా జీవించడం అలవాటు చేసుకోవాలని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం నేటి సమాజంలో అత్యవసరమని తెలియజేశారు. శ్రీ రామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ ఎన్ బాబు రామచంద్ర మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనిషి మానసిక వికాసం పొందుతాడని తద్వారా ఉత్తమ లక్షణాలు ఉన్నతమైన భావాలతో సమాజ హితుడుగా మారతాడని పర్యావరణ పరిరక్షణ కొరకు అందరము కలిసికట్టుగా కృషి చేద్దామని తెలిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి నశాముక్త వికసిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు పురపాలక సంఘం కార్యాలయం నుండి ప్రారంభమైన గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ శివాలయం వరకు చేరుకుని పుట్టపర్తి సర్కిల్లో మానవహారం ఏర్పడి పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేయించారు. కృష్ణాలయం ఆవరణంలో అల్పాహారం అనంతరం 250 జామ, నేరేడు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు.

సిబిఐటి, వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్, శ్రీవిద్య, లేపాక్షి, ఎస్ఆర్ఐటి, వెటర్నరీ, వాగ్దేవి, రాజంపేట అన్నమాచార్య, రాయలసీమ వ్యాయామ కళాశాల ల నుండి 600 పైగా విద్యార్థినీ విద్యార్థులు గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోనేటి సుధాకర్ రెడ్డి ఎస్ రవిశంకర్ సత్య ప్రవీణ్ చొప్ప రాజశేఖర్ ఎంఎల్ లక్ష్మీ కాంతమ్మ ఎం ఝాన్సీ రాణి రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ల సభ్యులు శ్రీ రామచంద్ర మిషన్ వాలంటీర్స్ పుర ప్రముఖులు ప్రొద్దుటూరు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రాయలసీమ వ్యాయామ కళాశాల ప్రొఫెసర్స్ పంచాయతీరాజ్ శాఖ ఆరోగ్యశాఖ పురపాలక శాఖ పోలీస్ శాఖ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కంప్యూటర్ సెంటర్, ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** పట్టణంలో ఉర్దూ లైబ్రరీ మరియు కంప్యూటర్ సెంటర్ ఉర్దూ డిగ్రీ కాలేజ్, ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రతినిధులు కోరారు. ఆదివారం వారు ఈ విషయమై మైదుకూరు రోడ్ కొవ్వూరు గ్రాండ్ కు విచ్చేసిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపు 70 వేల మంది ముస్లిం జనాభా ఉన్నారని ఇక్కడ ఉర్దూ జూనియర్ కాలేజ్, 3 ఉర్దూ హైస్కూల్, 15 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయని వీరు ఉర్దూ డిగ్రీ కళాశాల లేనందున విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని వివరించారు. ఉర్దూ భాష అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రెండో అధికార భాషగా ఉర్దూ గుర్తించిందని, కావున ప్రొద్దుటూరు పట్టణంలో సత్వరం పై విషయాలను ప్రభుత్వ వెంటనే గుర్తించి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ కార్యదర్శి రఫీ, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం, వార్డు మెంబర్ సాబీర్, శాంతినికేతన్ హైస్కూల్ అధినేత షఫీ అహ్మద్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, మెహమూద్, పరాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటము మంచి సాంప్రదాయం


### క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

**కావలి, డిసెంబరు 14, వుదయం న్యూస్:** కని పెంచి, ప్రయోజకుడిని చేసిన తన తండ్రి ఆశయాలను కుమారుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆ దృఢ సంకల్పం గొప్పది, మంచి సాంప్రదాయం అని కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి తనలోని భావాలను వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చేతులమీదుగా టి.వి.ఎస్. ట్రస్ట్–2026 క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తోట వెంకటేశ్వర్లు తన తండ్రి ఆశయాలను ప్రజలకు చేరువ చేసేందుకు తండ్రి తోట వెంకట శేషయ్య పేరుమీద టి.వి.ఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి, ప్రజలకు నిరంతరం సేవలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ ట్రస్ట్ ముమ్ముందు అనేక సేవలు ప్రజలకు అందించాలని, ఈ ట్రస్టుకు భవిష్యత్తులో తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించిన 2019 సంవత్సరమునుండి తన ట్రస్ట్ సభ్యులు, ట్రస్ట్ శ్రేయోభిలాషులు నిరంతరము వెన్నంటే ఉంటూ, ట్రస్ట్ కార్యకలాపాలలో పాల్గొంటూ, ట్రస్టును విజయవంతంగా ముందుకు తీసుకువెళుతున్నందుకు, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు, సెక్రెటరి గాదిరెడ్డి హరినాథ్, మీకోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్, ట్రస్ట్ శ్రేయోభిలాషులు రాచగిరి బాబ్జి, గునకల శివయ్య, అమిరిశెట్టి హజరతయ్య, సామాజిక కార్యకర్త ఎం మాలకొండారెడ్డి, పి.వి.ఎన్. సుధాకర రావు, మాజీ జె.బి కాలేజ్ లెక్చరర్ డి సుబ్బారావు, తిరుమలశెట్టి లక్ష్మీనారాయణ, మండవ వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెస్టారెంట్ ప్రారంభోత్సవం

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షేక్ వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ వి.ఎస్. ముక్తియార్, మానస రెస్టారెంట్ ప్రొపైటర్ రామ సుబ్బారెడ్డి స్థానిక టూ టౌన్ బైపాస్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన మానస రెస్టారెంట్ ను ఆదివారం మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఖలీల్, టిడిపి నాయకులు దుగ్గిరెడ్డీ రఘునాథ రెడ్డి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర షేక్ వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ ముక్తియార్ మాట్లాడుతూ మానస రెస్టారెంట్ ను రామ సుబ్బారెడ్డి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం లో ఏర్పాటు చేశారని, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, రుచికరమైన భోజనం అందిస్తున్నారని వివరించారు. కావున పట్టణ ప్రజలందరు విచ్చేసి వ్యాపార అభివృద్ధి కి సహకారించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మొదటి బోణీ చేశారు. మానస రెస్టారెంట్ ప్రొపైటర్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ ప్రత్యేకత అమూస్, కుక్కర్ బిరియానీ లైవ్ లో చేసి అందించడం అన్నారు. ₹99 తో బిరియానీ ప్రారంభ ఆఫర్, ₹799 పైగా బిల్ చేస్తే ప్రారంభం నుండి జనవరి 26 వరకు టోకన్ ఇచ్చి అనంతరం నిర్వహించే లక్కీ డ్రాలో ఎలక్ట్రిక్ బైక్ గెలుపొందే అవకాశం కల్పించామని వివరించారు. కావున పట్టణ ప్రజలు విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## దువ్వూరులో జనసేన టిడిపి పార్టీలలో భగ్గుమన్న విభేదాలు

**ఆత్మకూర్ రూరల్ సంగం డిసెంబర్ 14వ తేదీ (వుదయం ప్రతినిధి)**ఆత్మకూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. సంగం మండలం దువ్వూరు గ్రామంలో టిడిపి జనసేన నాయకులు మధ్య ఫ్లెక్సీల వేసే విషయమై విభేదాలు వచ్చాయి. టిడిపి నాయకులు జనసేన నాయకుడు భాను కిరణ్ పై దాడి చేయడం జరిగింది. గాయాలతో ఉన్న భాను కిరణ్ ను వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## బస్సును సీజ్ చేసిన చింతూరు పోలీసులు

**చింతూరు, డిసెంబర్ 14 వుదయం న్యూస్ :** పరిమితికి మించి బస్సులో ప్రయాణికులను ఎక్కించుకొని రవాణా చేస్తున్న బస్ ను చింతూరు ఎస్సై రమేష్ శనివారం రాత్రి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఒడిశా రాష్ట్రం నుండి కుంట మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని చట్టి జంక్షన్ నుండి విజయవాడ వెళుతుండగా చట్టి వద్ద ఎస్సై తనిఖీలు నిర్వహించారు. సంగీత ట్రావెల్స్ కు చెందినే బస్సులో 110 మంది ప్రయాణికులు ప్రయాణించటం గమనించి బస్సును సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం 35 మంది బస్సులో ప్రయాణం చేయాల్సి ఉంది. అయితే ఈ బస్సులో సుమారు మైనర్లు, మేజర్లు, చంటి పిల్లలతో సహాసుమారు 110 మంది ప్రయాణిస్తున్నారు. ఇది గమనించిన ఎస్సై బస్సును సీజ్ చేశారు. అలాగే బస్సు(సిజి 19 యఫ్ 3366) లో డ్రైవర్లు ఇద్దరు ఉండాల్సి ఉండగా ఒక డ్రైవర్ డ్రైవ్ చేస్తున్నారు. గురువారం రాత్రి కూడా మారేడు మిల్లి ఘాట్ రోడ్లో ట్రావెల్ బస్సు బో ల్తా కొట్టింది.ఈ ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో శనివారం నుండి రాత్రి పది నుండి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించినట్లు చింతూరు సిఐ గోపాలకృష్ణ విలేకరులకు తెలిపారు. సంగీత ట్రావెల్ బస్సుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ఏపీలో బంగారు గనులు..

- జొన్నగిరిలో మొదలైన తవ్వకాలు
- కర్నూలు జిల్లా జొన్నగిరిలో మొదలైన బంగారు గనుల తవ్వకాలు
- జియో మైసూర్ సంస్థ ఆధ్వర్యంలో పసిడి వెలికితీత పనులు
- టన్ను మట్టి నుంచి 2 గ్రాముల వరకు బంగారం ఉత్పత్తి అంచనా!
- పదేళ్లలో 6 వేల టన్నుల బంగారం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ


**అమరావతి డిసెంబర్ 14 వుదయం బ్యూరో** దేశంలో బంగారం ధరలు ఆకాశాన్నంటున్న వేళ, సామాన్యులకు ఒక ఆశాజనకమైన వార్త. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో బంగారు గనుల తవ్వకాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ దేశీయ ఉత్పత్తి భవిష్యత్తులో పసిడి ధరలను అదుపులోకి తీసుకురావచ్చని నిపుణులు భావిస్తున్నారు.

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి ప్రాంతంలో ఈ తవ్వకాలను 'జియో మైసూర్' అనే సంస్థ చేపట్టింది. జొన్నగిరి, పగిడిరాయి గ్రామాల పరిసర ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలు ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) కొన్నేళ్ల క్రితమే నిర్ధారించింది. దీంతో ప్రభుత్వం సుమారు 1,477 ఎకరాల్లో తవ్వకాలు జరిపేందుకు జియో మైసూర్ కంపెనీకి అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం ఇక్కడ పనులు వేగంగా సాగుతున్నాయి. అధికారుల అంచనా ప్రకారం ఈ ప్రాంతంలో ఒక టన్ను మట్టిని శుద్ధి చేస్తే 1.5 నుంచి 2 గ్రాముల వరకు బంగారం లభించే అవకాశం ఉంది. ఇందుకు సుమారు రూ. 5 వేల వరకు ఖర్చవుతుందని తెలుస్తోంది. మరోవైపు, వెయ్యి టన్నుల ముడి ఖనిజం నుంచి 700 గ్రాముల బంగారాన్ని వెలికితీయడం సాధ్యమవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రానున్న పదేళ్లలో సుమారు 6 వేల టన్నుల బంగారం ఉత్పత్తి చేయాలని జియో మైసూర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాంతంలో దాదాపు కోటి టన్నుల ఖనిజ నిల్వలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా తూర్పు బ్లాక్‌లో భూమికి 180 మీటర్ల లోతున 6.8 టన్నుల పసిడి ఖనిజం ఉన్నట్లు గుర్తించారు. ఇందుకోసం అధునాతన యంత్రాలను వినియోగిస్తూ, రోజుకు 1000 టన్నుల ఖనిజాన్ని శుద్ధి చేస్తున్నారు.



## ఆత్మకూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆత్మకూరు డిసెంబర్ 14వ తేదీ (వుదయం ప్రతినిధి)**ఆత్మకూరు నెల్లూరు పాలెం ఆంధ్రఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కడప నుండి నెల్లూరు వైపు కారు వస్తుండగా ఆత్మకూరు నుండి సిరివెళ్ళ గ్రామానికి చెందిన భార్యాభర్తలిద్దరూ బైక్ పై చిరువెళ్ళకు వెళుతుండగా కారు స్పీడ్ గా బైకును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది బైకు మీద ఉన్న భార్య భర్తలు ఇద్దరూ అక్కడే మృతి చెందారు. చనిపోయిన వారిద్దరూ సిరివెళ్ల గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు కారు కూడా రోడ్డు పక్కన బోల్తాపడడం జరిగింది కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆత్మకూరు పోలీస్ డిపార్ట్మెంట్ ఈ విషయాన్ని ప పరిగణ లోకి తీసుకొని విచారిస్తుంది.



## ఉచిత గుండె,కంటి, డెంటల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవోస్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ నాన్ – గెజిటెడ్,గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తాలుక్ యూనిట్,ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె,కంటి డెంటల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఏపీ ఎన్జీవోస్ ప్రెసిడెంట్ శ్రీనివాసుల,రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్,జిల్లా కోశాధికారి శ్రీనివాసులు,జిల్లా జాయింట్ సెక్రటరీ పద్మనాభయ్య,తాలూక అధ్యక్షులు రామసుబ్బయ్య యాదవ్,సెక్రటరీ ప్రమీల గారు మరియు కార్యకర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

**ఆత్మకూరు రూరల్ అనంతసాగరం డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి)** సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ అనంతసాగరం మండల కమిటి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద సిఐటియు జెండా ను సిఐటియు మండల నాయకురాలు సునీత ఆవిష్కరణ చేశారు. మహాసభల పోస్టర్ ను సిఐటియు అనంతసాగరం మండల అధ్యక్షులు మీరా మొహిద్దీన్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్ మాట్లాడుతూ "ఐక్య పోరాటం" అని నినాదంతో దేశంలోని అన్ని సమరశిల పోరాటాల్లో సీఐటీయూ అగ్రభాగాన ఉందని అన్నారు, ఎమర్జెన్సీ కాలంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలకు ఎదిరించి నిలబడిన ఏకైక కార్మిక సంఘం సిఐటియు అని అన్నారు.గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలో ఉండే మోడీ నాయకత్వంలో ఉండే బిజెపి ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. పెట్టుబడిదారుల దోపిడీకి అడ్డంగా ఉన్నాయని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చిందన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్లు, ఈఎస్ఐలు, బోనస్ లు అమలు కావడం లేదన్నారు. స్కీం ,వర్కర్లు అయిన అంగన్వాడి, ఆశ,వెలుగు వివోఏ ల జీతాలు పెరగడం లేదని అన్నారు, అలగే భవనిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తే ఆ బోర్డులను నిర్వీర్యం చేస్తూ వారికి రావలసిన క్లెయిమ్ లను చెల్లించడం లేదన్నారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల కాలంలో కార్మిక వర్గం ఎన్నడు ఇన్ని అష్ట కష్టాలు ఎదుర్కోలేదన్నారు. పాలకులు, పెట్టుబడిదారులు ఒకటయ్యి కార్మిక వర్గం పై దాడి చేస్తుందన్నారు. సంపద సృష్టించేది కార్మిక వర్గమే అయితే పాలకులు మాత్రం మాయమాటలు చెప్పి సంపద సృష్టించేది కార్పొరేట్ శక్తులని కొత్త నిర్వచనం చెబుతున్నారు అని అన్నారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే కర్తవ్యాలను ఎలా నిర్మించాలో ఈ సిఐటియు18వ అఖిల భారత మహాసభల్లో చర్చిస్తామన్నారు. కావున 2025డిసెంబర్ 31 తేదీ నుండి 2026జనవరి 4వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని చెప్పి అన్నారు. జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో జరిగే భారీ బహిరంగ సభలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి అన్వర్ బాషా, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు పెంచల నరసమ్మ, నూర్జహాన్, సల్మా, భాజ్యమ్మ,మరియు ఆయమ్మ లు, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు సందాని, ఆటో కార్మిక సంఘం మండల కార్యదర్శి మస్తాన్, షబ్బీర్,సామ్యూల్ తదితరులు మరియు కార్మికులు పాల్గొన్నారు.


## కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాలేపాటి



**కావలి, డిసెంబరు 14, వుదయం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తికి దివంగత ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు సోదరులు మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలెపాటి రవీంద్ర నాయుడు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కావలి నియోజకవర్గం లోని దగదర్తి నుంచి రవీంద్ర నాయుడు మాట్లాడుతూ గురుమూర్తితో తనకున్న సంబంధ, అభిమానాన్ని చాటుకుంటూ సందర్భంగా శుభాలుతెలియజేశారు.

# జనవరి 10,11 తేదీలలో వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం

## గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్



**అవనిగడ్డ డిసెంబర్14(వుదయం ప్రతినిధి):** అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జనవరి 10,11 తేదీలలో వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆదివారం అవనిగడ్డలో మీడియాకు తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు, స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చిరకాల వాంఛతో ఈ వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ, సామాజిక సేవా రంగాలలో పనిచేస్తూ సేవలందించాలని ఆసక్తి ఉన్న 30ఏళ్ల లోపు యువతీ, యువకులకు ఈ శిబిరం ద్వారా నాయకత్వ లక్షణాలు, ఉపన్యాస కళ, ఆశావాద దృక్పథం, ఆరోగ్యం, దేశభక్తి మొదలగు అంశాలపై ప్రముఖులచే శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమయపాలన, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆసక్తి కలిగిన వారు గుడిసేవ విష్ణుప్రసాద్ 9441149608, యలవర్తి సతీష్ 9949142606 నెంబర్లను సంప్రదించి, బయోడేటాను పంపి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.




## డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహణ


**ఆత్మకూరు డిసెంబర్ 14వ తేదీ (వువుదయం ప్రతినిధి)** డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో, ఈ నెల 14వ తేదీ (ఆదివారం) ఆత్మకూరు మండలం గండవీడు గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సహకారంతో పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంప్‌కు గండ్ల వేడు, పడకండ్ల, ఎర్రబెల్లి, బొట్టికర్ల పాడు, వేన్నవాడ తదితర గ్రామాల నుండి సుమారు 300 మంది ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ మెడికల్ క్యాంప్‌లో ప్రముఖ ఎముకలు, నరాలు, వెన్నుపూస వైద్య నిపుణులు డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ , జనరల్ సర్జరీ మరియు లాప్రారోస్కోపీ వైద్య నిపుణులు డాక్టర్ వెంకట సందీప్ , మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి కుమార్ , చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మన్సూర్ , తో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

# అత్యాధునిక వైద్య సౌకర్యాలతో రామాస్ శ్రీకర హాస్పిటల్

- హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సి. రామాంజుల రెడ్డి
- అందుబాటులో డా.ఎన్టీఆర్ వైద్య సేవ, ఈహెచ్ఎస్ పథకాలు








**కడప, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** కడప నగరంలోని కోటిరెడ్డి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా నాగరాజు పేటలో ఉన్న రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయి. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉమ్మడి కడప జిల్లా ప్రజలకు అందించేందుకు ఆసుపత్రి చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్,ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సి రామాంజుల రెడ్డి ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో లభిస్తున్న వైద్య సేవలను ఆదివారం ఆయన సూర్య ప్రతినిధికి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామాంజుల రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల వైద్య విభాగానికి సంబంధించి తాను వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దగ్గు, ఆయాసం, ఊపిరితిత్తులలో నీరు, గాలి హా,నెమ్ము చేరుట తదితరాలకు తమ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్తమా,టీబీ కేసులు, అలర్జీ,జలుబు,దగ్గు,గళ్ళలో రక్తం పడుట కు చూడడం జరుగుతుందన్నారు. బ్రాంకొస్కోపీ ద్వారా ఊపిరితిత్తులలో గడ్డలు తొలగిస్తామన్నారు.థోరకోస్కోపి ద్వారా ఊపిరితిత్తుల నీరు పరీక్షిస్తామన్నారు.ఎముకలు,కీళ్లు నరాల విభాగానికి సంబంధించి మోకాళ్ళ మార్పిడి,ఎముకలు, కీళ్లు,వెన్నెముక శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పి.విశ్వేశ్వర్ రెడ్డి అందుబాటులో ఉన్నారని చెప్పారు. మోకాళ్ళ,కీళ్లు, తుంటిమార్పిడి శస్త్రచికిత్సలు అత్యాధునిక వసతి సౌకర్యాలు కలిగిన ఆపరేషన్ థియేటర్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని రకాల దీర్ఘకాలిక నొప్పులకు చికిత్స చేయబడుతుందన్నారు. ఇంజక్షన్ థెరపీ ద్వారా కీళ్ల నొప్పులు తగ్గించడం జరుగుతుందన్నారు. జనరల్ సర్జరీ,సర్జికల్ గ్యాస్ట్రో విభాగానికి సంబంధించి ప్రముఖ జనరల్ సర్జరీ,సర్జికల్ గ్యాస్ట్రో నిపుణులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వేరికోస్ వెయిన్స్, అపెండిక్స్, హెర్నియా, సాధారణ సర్జరీలన్ని చేయబడతాయన్నారు. దంత వైద్య విభాగానికి సంబంధించి ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ జి.ఎన్. దీప్తి ప్రియాంక అందుబాటులో ఉంటారని తెలిపారు.చిన్నపిల్లలకు ఇంప్లాంట్ పద్ధతి ద్వారా ఫిక్స్డ్ పళ్ళు,ఎత్తు, వంకర పళ్ళు సరి చేయడం జరుగుతుందన్నారు.అలాగే రూట్ కెనాల్,లేజర్ ట్రీట్మెంట్, సిమెంట్ ఫిల్లింగ్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. 24 గంటలు ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. యాక్సిడెంట్ కేసులు అన్ని తీసుకోబడతాయన్నారు. పాము,తేలు కాటు,పాయిజన్ కేసులు చూడబడతాయన్నారు. ఐసియు,ఐసీసీయూ, అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయన్నారు.జనరల్ మెడిసిన్ విభాగానికి సంబంధించి అన్ని రకాల జ్వరాలు,డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్,వైరల్ ఫీవర్ కు మెరుగైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. అన్ని ప్రైవేట్ కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇతర వివరాలకు రామాస్ శ్రీకర హాస్పిటల్ సెల్..9581501213 అనే నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.



## రంగనాయక స్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరువంజోత్సవం

### ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, శ్రీరామ్ వంశీయులు

**జగ్గయ్యపేట డిసెంబర్ 14 వు ద యం న్యూస్** పట్టణంలోని చారిత్రక ప్రాశస్తం గల శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయంలో ఆదివారం కోయిల్ ఆల్వార్ త్రివంజోత్సవాన్ని నిర్వహించారు. ఈనెల 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఆలయ శుద్ధి కార్యక్రమం (కోయిల్ అల్వార్ తిరువంజనో త్సవం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరామ్ రాంబాబు, శ్రీరామ్ రామ్మూర్తి, శ్రీరామ్ వంశీయులు,చేగు బదరి నారాయణ, తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో రంగనాయక స్వామి భక్త బృందం మహిళా సభ్యులు పాల్గొని ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన కార్యక్రమాలను ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు, పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం రంగనాయక స్వామి వారి ఆలయ శిఖరం నుంచి ఆలయ ప్రాంగణం మొత్తాన్ని భక్త బృందం సభ్యులు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ సుబ్బారావు తో సహా ప్రముఖులందరూ స్వయంగా ఆలయ ప్రాంగణాన్ని గోడలను స్వయంగా శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి జయప్రకాష్ ఆలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు భక్త బృందం సభ్యులుపాల్గొన్నారు.



## మాథ్స్ కాంపిటీషన్లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**యర్రగుంట్ల, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** మండల పరిధిలోగల చిలమకూరు నందు ప్రైవేట్ పాఠశాలలైన ఉషోదయ యు పి స్కూల్, శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం మైదుకూరులో మాంటోసారి హై స్కూల్ నందు జరిగిన 2025 26 విద్యా సంవత్సరానికి గాను విశ్వం ఎడ్యుకేట్ వారు నిర్వహించిన జోనల్ స్థాయి జిల్లాస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ లలో అబాకస్ స్టార్ జూనియర్స్ లెవెల్ రెండో విభాగంలో ఉషోదయ యు పి స్కూల్ విద్యార్థులు ఛాంపియన్ బహుమతి సాక్షి కృతిగా రెడ్డికి మరియు అబాకస్ జూనియర్ లెవెల్ టు విభాగంలో ఛాంపియన్ బహుమతి పొందిన సాహిత్ నారాయణ శెట్టి కి, అలాగే శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు మాచ్ వాల్యూం మూడవ విభాగంలో మొదటి బహుమతిగా వెంకట విష్ణు రెండవ బహుమతిగా మహాలక్ష్మి అబాకస్ జూనియర్ విభాగంలో రెండో బహుమతి తిప్పలపాటి సుమంత్ లు బహుమతులు గెలుచుకున్నారు. ఉషోదయ యు పి స్కూల్ కరస్పాండెంట్ శివ నారాయణ శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ గంగరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆసియా, ప్రసన్న లక్ష్మి, అబాక స్టిచెస్ రజియా వీరా మస్తానీ మల్లికా భాను అంజలి చాంద్ బి, రసీదా పర్వీన్ మ్యాథ్స్ ఉపాధ్యాయులు సుభాన్ భాషా, అనూష,షబానా బేగం, ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు అన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.




## ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

**చింతూరు, డిసెంబర్ 14 వుదయం న్యూస్:** చింతూరు లోని కస్తూరిబా విద్యాలయంలో 9 10 వ తరగతి విద్యార్థినులకు సిపిఆర్ పై ఆదివారం శిక్షణ ఇచ్చారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.తద్వారా గ్రామం,రాష్ట్రం, దేశం మొత్తం కూడా ఆరోగ్యంగా ఉంటుందనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పనిచేయుచున్నటువంటి సంస్థ ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రథమ చికిత్స,హెల్తీ లైఫ్ స్టైల్(ఆరోగ్య జీవన విధానం) కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు చేయవలసిన అత్యవసర చికిత్స సిపిర్ లపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. తర్వాత 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన 30 మంది అభ్యర్థులకు ప్రథమ చికిత్స,గృహ వైద్యం,హెల్దీ లైఫ్ స్టైల్, సిపిర్ లపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యభారతి,ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ పి శ్రీనివాసరావు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ (రాజమండ్రి) డాక్టర్ ఏవి యల్ నారాయణ ,కార్యదర్శి, ఆరోగ్యభారతి(ఆంధ్ర ప్రదేశ్) దీనదయాల్ హాస్పిటల్ (నాగాయలంక ) పాల్గొని అభ్యర్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సేవాభారతి వైద్యులు గంగాధర ప్రసాద్ పాల్గొన్నారు.




## పేదలకు దుప్పట్ల పంపిణీ

**ఆత్మకూరు డిసెంబర్ 14వ తేదీ (వుదయం ప్రతినిధి)** క్రిస్మస్ పండగను పురస్కరించుకొని, చలి తీవ్రత దృష్ట్యా ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలంలోని మురిగెం, జంగాలపల్లి, నేలపాటుపల్లి మరియు పీసీ పల్లి గ్రామాలలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో సేవ చేస్తున్న సంఘ కాపరులు పాస్టర్ పురుషోత్తం గారు, పాస్టర్ ప్రసాద్ గారు, పాస్టర్ మార్టిన్ గారు, పాస్టర్ ఎలీషా గారు చర్చికి వచ్చే పేద కుటుంబాలు చలి నుండి రక్షణ పొందేందుకు దుప్పట్లు అత్యవసరమని గుర్తించి, నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ట్రస్ట్ను సంప్రదించారు. వారి విజ్ఞప్తి మేరకు, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.

ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి. ఎడ్వర్డ్ గారి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయబడినవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండగ సందర్భంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా పేదల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ జయరావు గారు, పాస్టర్ ఇర్మియా గారు, బ్రదర్ రవి గారు తదితరులు పాల్గొన్నారు.

## కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ
- ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్
- ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437
- డీఆర్వో విశ్వేశ్వర నాయుడు


**కడప,డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

### సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

### డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.




## శాస్త్రీయ ఆలోచనతో ముందుకు పోవాలి

### ఆర్ఎస్‌యు వర్క్ షాప్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి

**కడప, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** కడప నగరం స్థానిక భగత్ సింగ్ నగర్ లో రెండు రోజులపాటు జరుగుతున్న రేవల్యూ షనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) రాష్ట్ర స్థాయి వర్క్ షాపు లో ఆదివారం నాయకత్వాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా వచ్చిన వెడకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగేకొద్ది విద్యార్థులలో మూఢనమ్మకాలు ప్రభావం తగ్గాలి చాలామంది మూఢనమ్మకాలపై అవగాహన లేకపోవడం వల్ల జీవితాలను నాశనం చేసుకుంటున్నారని. తెలిపారు. దేశంలో మత ప్రభావము రోజురోజుకు పెరిగిపోతుందని ఐకమత్యమే మహాబలంగా దేశంలో కులాలు మతాలకు అతీతంగా ఉండే భారత దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా మతాల పేరుతో కులాల పేరుతో ఘర్షణల జరుగుతున్నాయని దీన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని తెలిపారు. చదువుకున్న ప్రతి ఒక్కరు కూడా శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకోవాలని తెలిపారు.. ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బలమైన ఆర్ ఎస్ యు నిర్మాణాన్ని శక్తివంతమైన పునాదిని రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ లో నిర్మిస్తామని తెలిపారు. మండలకమిటీలు ఎన్నిక చేయడంతో పాటు ఆయా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర వర్క్ షాప్ లో జాతీయ కమిటీ సభ్యులు నవీన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శాంతి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



## మూడు వ్యవస్థలకు, అధ్యక్షులు, చైర్మన్ పదవులు పొందిన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు డిసెంబరు 14వ తేదీ( వుదయం ప్రతినిధి)** ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సభ్యులుగా, సాగునీటి సహకార సంఘం సభ్యులుగా చైర్మన్లుగా ఎంపికైన వారికి ప్రమాణ స్వీకారం చేయించి రాష్ట్రస్థాయి డైరెక్టర్గా ఎన్నికైన వారిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి, రైతన్నలకు ప్రతి విషయంలో సహకారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. సోమశిల జలాలను ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలకు సాగు భూములకు నీరు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



## స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం

**కడప, డిసెంబరు 14, (వుదయం ప్రతినిధి)** కడప నగరం చిన్న ముసల్ రెడ్డిపల్లె (సి.ఎం.ఆర్.పల్లి) నివాసి దన్నాసి వెంకట సుబ్బయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన ప్రథమ కుమారుడు, రిటైర్డ్ డి.ఎస్పీ దన్నాసి వెంకట కిషోర్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లోని స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహం లో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యాలు, జన్మదిన వేడుకలు,పెళ్లిరోజులు తదితర వాటికి డబ్బులు దుబారగా ఖర్చు చేయకుండా నిరాదారణకు గురైన వృద్ధుల కు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్నదానం అంటే ఆహారాన్ని దానం చేయడమని, ఇది అన్ని దానాల కన్నా గొప్పదని, దీనిని మహాదానంగా భావిస్తారన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. ఇది తీసుకోవడం ద్వార వారు సంతృప్తి పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత దన్నాసి వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## అందుబాటులోకి గోవిన్ షోరూం

### మేనేజర్ హరీష్

**కడప, డిసెంబర్ 14, (వుదయం ప్రతినిధి)** ప్రజలకు బ్రాండెడ్ షూస్, పాదరక్షలు అందించాలన్న ఉద్దేశ్యంతో కడప నగరంలో గోవిన్ షోరూంను ప్రారంభించామని నిర్వాహకులు మేనేజర్ హరీష్ తెలిపారు. కడప నగరంలో ఆదివారం గోవిన్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే 9 షోరూంలను ప్రారంభించగా, ప్రస్తుతం కడప 10వ షోరూంను ప్రజల ముంగిటికి తీసుకు రావడం జరిగిందన్నారు. తమ షోరూంలో క్రీడాకారులకు అవసరమయ్యే షూస్, బ్రాండెడ్ బట్టలు, సరసమైన ధరలతో మొదలుకొని ఇతర అన్ని ఆకేషన్‌లకు వినియోగానికి అనుకూలంగా ఉండే వివిధ ప్రముఖ కంపెనీల షూస్‌లను సిద్ధంగా ఉంచామన్నారు. ప్రారంభ సందర్భంగా అన్ని వెరైటీలకు 15 శాతం ప్రత్యేకంగా డిస్కౌంట్‌ను ఇస్తున్నామన్నారు. కడప నగర ప్రజలు తమ షోరూం ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకుని వ్యాపార పరంగా తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ షూస్ కంపెనీల ప్రతినిధులు, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర వైపు చూస్తున్న కార్పొరేట్ సంస్థలు

### మల్లు నందిని




**మధిర టౌన్ డిసెంబర్ 14 (వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన కార్పొరేట్ సంస్థలు మధిర పట్టణంలో వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అమ్మ ఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. ఆదివారం పట్టణంలో వైరా రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం ఫ్యాషన్స్ షోరూమ్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నందిని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిర పట్టణం కానీ విని ఎరగని రీతిలో అభివృద్ధి సాధిస్తుందని ఆమె తెలిపారు. మధిర ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాష్ట్రం నలుమూలల నుండి వివిధ కార్పొరేట్ సంస్థలు మధిరలో తమ తమ వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తున్నారని ఆమె తెలిపారు. వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫ్యాషన్ షోరూమ్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదార్నాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్, విశాల్, వరుణ్, అరుణ్, కార్తీక్, కాసం పణిత్, కాసం సాయి కృష్ణ, యంసాని ప్రవీణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ వ్యాపారి కళ్యాణ పుల్లారావు, షేక్ జహంగీర్, కర్నాటి అశోక్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## చలికాలంలో చర్మం డ్రైగా మారకుండా ఉండాలంటే ఈ ఫ్రూట్ ఫేస్ ప్యాక్ ట్రై చేయండి..!



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వింటర్ వచ్చిందంటే చాలు చర్మ సౌందర్యాన్నంతటిని పాడుచేస్తుంది. అప్పటి వరకూ అందంగా, కాంతి వంతంగా వెలిగిపోయే చర్మం కాస్త చలికి, కఠిమైన చల్లటి గాలులకు చర్మంలో మాయిశ్చరైజర్ తగ్గిపోయి, చర్మం నిర్జీవంగా మారుతుంది. చర్మంలో న్యాచురల్ మాయిశ్చరైజర్ కోల్పోవడం వల్ల చర్మం డ్రైగా, పొట్టుగా మారుతుంది.అందువల్ల వింటర్ సీజన్లో చర్మం సంరక్షణ కోసం ఎక్స్ ట్రా కేర్ తీసుకోవడం చాలా అవసరం. వింటర్లో చర్మ సంరక్షణకు కొన్ని ఫేస్ ప్యాక్స్ సహాయపడుతాయి. వీటి ద్వారా చలికాలంలో చర్మం పొడిబారకుండా నివారించుకోవచ్చు. ఫేస్ ప్యాక్స్ కోసం అరటి, అవొకాడో, వంటి న్యాచురల్ పదార్థాలను ఉపయోగించుకోవచ్చు. అంతే కాదు, వింటర్లో వచ్చే ఇతర చర్మ సమస్యలను కూడా ఈ ఫేస్ ప్యాక్ లతో నివారించుకోవచ్చు. ముఖ్యంగా ఫ్రూట్స్ ఫేస్ ప్యాక్ వల్ల చర్మంలో కోల్పోయిన కళను తిరిగి తీసుకొస్తుంది. ఫ్రూట్స్ లో ఉండే యాంటీఆక్సిడెంట్స్, విటమిన్స్ చర్మాన్ని హైడ్రేషన్ లో ఉంచుతుంది, మాయిశ్చరైజింగ్ గుణాలను పెంచుతుంది. వింటర్లో డ్రై స్కిన్ నివారించుకోవడానికి కొన్ని ఫ్రూట్ ఫేస్ ప్యాక్స్ ఈ క్రింది విధంగా.. 1. దానిమ్మ ఫేస్ ప్యాక్– ఒక టీస్పూన్ దానిమ్మ రసాన్ని ఒక టీస్పూన్ శెనగపిండితో కలపాలి.– ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయాలి. 10 నిముషాలు అలాగే ఉంచాలి– 10 నిముషాల తర్వాత చన్నీటితో శుభ్రం చేసుకోవాలి.– ఈ ప్యాక్ ను నెలలో రెండు సార్లు వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. 2. ఆరెంజ్ ఫేస్ ప్యాక్– 2 టీస్పూన్ల అలోవెర జెల్ తీసుకుని, ఒక టీస్పూన్ ఆరెంజ్ జ్యూస్ తో కలపాలి.– ఈ మిశ్రమాన్ని ముఖానికి పూర్తిగా అప్లై చేయాలి. ఒక సారి డ్రైగా మారిన తర్వాత తిరిగి దానిమీద మరో సారి ప్యాక్ అప్లై చేయాలి– 10 నిముషాల తర్వాత ట్యాప్ వాటర్ తో ముఖం శుభ్రం చేసుకోవాలి. తర్వాత లైట్ గా మాయిశ్చరైజర్ ను అప్లై చేయాలి.– ఈ ఫేస్ ప్యాక్ ను వారంలో రెండు సార్లు అప్లై చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది. 3. అరటితో ఫేస్ ప్యాక్– బాగా మగ్గిన అరటిపండును మెత్తగా చేసి అందులో కొద్దిగా కొబ్బరి నూనె మిక్స్ చేయాలి,– ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయాలి.– పూర్తిగా డ్రైగా మారే వరకూ ఉండనిచ్చి తర్వాత ట్యాప్ వాటర్ తో కడగాలి. తడిని పూర్తిగా తుడిచి, లైట్ మాయిశ్చరైజర్ అప్లై చేయాలి.– ఈ ప్యాక్ ను వారంలో రెండు సార్లు వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. 4. ఆపిల్ ఫేస్ ప్యాక్– ఆపిల్ ను ముక్కలుగా కట్ చేసి, మెత్తగా చేయాలి. అందులో ఒక టీస్పూన్ తేనె బేసి బాగా మిక్స్ చేయాలి.– ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయాలి. 10 –15నిముషాలు పూర్తిగా డ్రైగా మారనివ్వాలి.– 15 నిముషాల తర్వాత చన్నీటితో శుభ్రం చేసుకోవాలి. ఉత్తమ ఫలితాలకోసం ఒక వారం పాటు ఈ ప్యాక్స్ వాడుకోవచ్చు. 5. అవొకాడో ఫేస్ ప్యాక్– అవొకాడోను మెత్తగా పేస్ట్ చేయాలి. ఈ పేస్ట్ ను ముఖం మొత్తానికి అప్లై చేయాలి.– ఈ ఫేస్ ప్యాక్ పూర్తిగా ఎండి పోయే వరకూ అలాగే ఉండనిచ్చి తర్వాత ట్యాప్ వాటర్ తో కడిగేయాలి.– ఈ స్కిన్ న్యూరిషింగ్ ఫేస్ ప్యాక్ ను వారంలో ఒకాసిరి వేసుకుంటుంటే చర్మం స్మూత్ గా మారుతుంది. 6. ద్రాక్షతో ఫేస్ ప్యాక్– ఒక గుప్పెడు ద్రాక్ష తీసుకుని, మెత్తగా చేయాలి. తర్వాత అందులోనే ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్ కలపాలి.– ఈ పేస్ట్ ను ముఖం మొత్తానికిఅప్లై చేయాలి. అప్లై చేసిన తర్వాత 15 నిముషాలు డ్రైగా మారనివ్వాలి.– ఫేస్ ప్యాక్ డ్రైగా అయిన తర్వాత ట్యాప్ వాటర్ తో ముఖం శుభ్రం చేసుకోవాలి.– ఈ ఫేస్ ప్యాక్ ను వారంలో రెండు సార్లు వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. 7. పియర్స్ ఫేస్ ప్యాక్స్ :– బేరిపండ్లను మెత్తగా పేస్ట్ చేసి, అందులో అరటీస్పూన్ బాదం ఆయిల్ కలపాలి.– తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయాలి. 15 నిముషాల తర్వాత ఈ ఫేస్ ప్యాక్ ను అలాగే ఉంచాలి.– 15 నిముషాల తర్వాత ట్యాప్ వాటర్ తో కడగేయాలి.– ఈ ఫ్రూట్ ఫేస్ ప్యాక్ ను వారంలో ఒకసారి వేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. 8. స్ట్రాబెర్రీ ఫేస్ ప్యాక్– సింపుల్ గా బాగా పండిన స్ట్రాబెర్రీని తీసుకుని అందులో ఒక టీస్పూన్ రోజ్ వాటర్ వేసి బాగా మెత్తగా కలుపుకోవాలి.– ఈ ఫేస్ ప్యాక్ ను ముఖానికి అప్లై చేసి, 10 నిముషాలు అలాగే ఉండనివ్వాలితర్వాత ట్యాప్ వాటర్ తో కడగాలి.–వారంలో ఒకసారి ఇలా వేసుకోవడం వల్ల చర్మం అందంగా, కాంతివంతంగా మారుతుంది.

## పొడిబారే చేతులకి మరియు గోళ్ళని ఎలా నివారించవచ్చు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన చేతులు సాధారణంగా చాలా పని చేసి, తక్కువ జాగ్రత్త తీసుకోవడం వలన చాలా తొందరగా పొడిబారతాయి. అందువల్ల, మీ చేతులు , గోళ్ళు పొడిబారకుండా ఉండటానికి ఏం చేయాలో ఈ వ్యాసంలో వేము చెప్తాం. పొడిబారిన చేతులు మిమ్మల్ని ముసలి వారిగా కనపడేలా చేస్తాయి మరియు ముడతలు ఇంక వయసు పెరుగుతోంది అని తెలిపే సంకేతాలు అవుతాయి. అందుకే , ఇది జరగకుండా ఎల్లప్పుడూ చేతులని తేమగా ఉండేలా చూస్కోవాలి. చేతులు పొడిబారడానికి ఇంకో కారణం ఏంటి అంటే, మిగతా అన్ని శరీర అవయవాల కన్నా చేతులను ఎక్కువ సార్లు సబ్బుతో కడుగుతూ ఉంటాం కాబట్టి. చర్మం యొక్క పీ. హెచ్ సమతుల్యతకి ఆ సబ్బులు మంచివి కాదు. మీరు మీ మొహం కడుక్కున తరువాత ప్రతీ సారి చర్మాన్ని మాయిశ్చరైజర్ తో తేమగా ఉంచుకుంటే ఏ సమస్య రాదు. కనుక, చర్మం మరియు గోళ్ళు పొడిబారకుండా మరియు అది అందానికే సంబంధించిన సమస్య అవ్వకుండా ఉండటానికి ఎలా నివారించుకోవాలో కింద చదవండి. అప్పుడప్పుడు మీకు మీరే ఇంట్లో చేతుల అందాన్ని తీర్చిదిద్దే పద్ధతిని పాటించి చర్మాన్ని బుజ్జగించండి. గోరువెచ్చని నీళ్ళలో చేతులు పెట్టి తరువాత మృతకణాలని తీసివేసి, చర్మాన్ని తేమపర్చాలి. మీ గోళ్ళకి లోతైన పోషకాలు కావాలంటే ఆలివ్ నూనె కూడా వాడచ్చు. కొబ్బరి నూనె దాదాపు అన్ని చర్మ సంబంధ సమస్యలకి మందు. ప్రతీ రాత్రి పడుకునేముందు కొబ్బరి నూనెతో చేతులని మర్దన చేసుకోని పడుకుంటే పొద్దునే మెత్తని మరియు తేమ నిండిన చేతులతో నిద్ర లేవచ్చు. కోకో వెన్న తేమను అందిస్తుంది మరియు దాని వాసన కూడా చాల బావుంటుంది. పొడిగా ఉన్న చేతులని దాదాపు ఒకేసారి నయం చేసేస్తుంది. అందుకే ఎండిపోకుండా ఉండటానికి రోజు రాత్రి పడుకునే ముందు కోకో వెన్న రాసుకోవాలి. ఒక మంచి చెయ్యి మరియు గోళ్ళ క్రీమును కొనుక్కోని ఎప్పుడు బ్యాగులోనే పెట్టుకోవాలి. దీనివల్ల ,ఎప్పుడు చేతులు పొడిబారితే అప్పుడు తీసి రాసుకోవచ్చు. పొడి బారి పగిలే పెదాల కోసం, ఒక మంచి లిప్–బాం కొనుక్కుంటే వాటిని పగలకుండా , మెత్తగా చేసి, అందంగా కనబడేలా చేస్తుంది. తీవ్రమైన పొడిబారిన చేతుల కోసం పెట్రోలియం జెల్లిని వాడండి. మంచి ఫలితాల కోసం రాత్రి వాడండి. మీరు ఖచ్చితంగా సుతి మెత్తని చేతులతో నిద్ర లేస్తారు.

## ఒంట్లో నీరసంగా ఉన్నా.. జ్వరం వచ్చినా కొబ్బరి నీళ్లు తాగితే చాలు. కొబ్బరి నీళల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ప్రతికాలంలో



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మనకి కొబ్బరి నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. ప్రతి జబ్బుకూ ఇది సర్వ రోగ నివారిణి. ఎలాంటి కల్తీ లేకుండా మనకు స్వచ్ఛంగా లభించే పానీయం ఇదొక్కటే ఉంటుంది. కొబ్బరి నీళల్లో చాలా పౌష్టిక గుణాలుంటాయి. ఇందులో ఉండే చాలా మినరల్స్ శరీరానికి మేలు చేస్తాయి. అందువల్ల రెగ్యులర్ కొబ్బరి నీళ్లను తాగడం చాలా మంచిది. అలాగే కొబ్బరి నీళ్ల వల్ల కలిగి ఉపయోగాలు ఏమిటో మీరూ చూడండి. కొబ్బరి నీళ్లు తాగడం గుండెకు చాలా మంచిది. హార్ట్ అటాక్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అధిక రక్తపోటు సమస్య కూడా ఉండదు. గుండె సంబంధిత వ్యాధులన్నింటినీ దూరం చేయగలదు. రోజూ కొబ్బరినీరు తాగడం వల్ల మీ జీవక్రియ రేట్ కూడా పెరుగుతుంది. అలాగే మీరు త్వరగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఇందులోని ఎలెక్ట్రోలైటీ అనేది అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే ఇందులో మాంగనీస్ ఎక్కువగా ఉంటుంది. దీంతో జీవక్రియ పెరిగి ఫ్యాట్ మొత్తం కరిగిపోతుంది. తక్కువగా నీరు తాగితే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడుతుంటాయి. అయితే కొబ్బరి నీళ్లను తాగడం వల్ల కిడ్నిలోని చిన్నసైజ్ రాళ్లు త్వరగా కరిగించుకోవొచ్చు. అలాగే కిడ్నీల్లోని వ్యర్థ పదార్థాలు మొత్తం కూడా బయటకు వెళ్లడానికి కొబ్బరి నీళ్లు బాగా ఉపయోగపడతాయి. కొబ్బరి నీళ్లను రెగ్యులర్ గా తాగడం వల్ల మీలో డీ హైడ్రేషన్ సమస్య అనేది ఏర్పడదు. నీళ్ల కంటే ఎక్కువగా కొబ్బరి నీళ్లు పని చేస్తాయి. అథ్లెట్లు, వ్యాయామాలు చేసేవారు ఎక్కువగా కొబ్బరి నీళ్లు తాగడం చాలా మంచిది. కొబ్బరి నీరు కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అయితే ఇందులో మినరల్స్, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ మీలో మీలో జీర్ణశక్తిని పెంచుతాయి. కండరాల తిమ్మిరిని తగ్గించడంలో కొబ్బరి నీళ్లు బాగా ఉపయోగపడతాయి. రక్తంలో పొటాషియం స్థాయి తక్కువగా ఉంటే ఇలాంటి తిమ్మిర్లు వస్తాయి. అయితే కొబ్బరి నీరు పొటాషియం స్థాయిని పెంచుతుంది. దీంతో కండరాల తిమ్మిరి సమస్య అనేది ఉండదు. కొబ్బరి నీటిలో కాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఈ రెండూ కూడా మీ ఎముకల్ని బలంగా చేస్తాయి. అందువల్ల ఎముకలు బలపడాలంటే రెగ్యులర్ కొబ్బని నీళ్లు తాగడం మంచిది. మీరు గంటల తరబడి వ్యాయామం చేయకుండానే ఈజీగా బరువు తగ్గించ గల శక్తి కొబ్బరి నీళ్లకు ఉంటుంది. కొబ్బరి నీరు మీలో కాస్త ఆకలి తగ్గిస్తుంది. అంతేకాకుండా శరీరంలో ఫ్యాట్ ను కొబ్బరి నీళ్లు కరిగిస్తాయి. కొబ్బరి నీళు యాంటీ డయాబెటిక్ గా పని చేస్తాయి. బ్లడ్ షుగర్ ని తగ్గించడానికి కొబ్బరి నీళ్లు చాలా బాగా ఉపయోగపడతాయి. డయాబెటిస్ బాధపడుతున్నవారు కొబ్బరి నీళ్లు తాగడం చాలా మంచిది. అయితే డయాబెటిక్ తో బాధపడుతున్నవారు ఎక్కువగా కొబ్బరి నీళ్లు తాగకపోవడం కూడా మంచిది. హైపోగ్లైసెమిక్ ఎపిసోడ్ సమస్య బారిన పడే అవకాశం ఉంది.

## శీతాకాలం కోసం ఒక అద్భుతమైన పండు కిన్నో



హైదరాబాద్ : భారతదేశంలో కిన్నో పండ్ల డిమాండ్ మరియు ప్రజాదరణ గత కొన్ని సంవత్సరాలుగా స్థిరంగా పెరిగింది. శీతాకాలపు పండుగా పరిగణించబడుతున్న కిన్నో ఆరెంజ్ తో పోటీపడుతుంది. పోషణ ప్రయోజనాలు రెండింటిలోనూ దాని అద్భుతమైన పోషకవిలువలు ఉన్నాయి. కింగ్ మాండరిన్ ఎక్స్ విల్లో లీఫ్ ఆరెంజ్ మధ్య హైబ్రిడ్ %ఎ.దీ%. 1915 లో ఫ్రాస్ట్ మరియు 1935 లో విడుదలైంది, కిన్నో పండును డాక్టర్ జెసి బక్షి 1954 లో అబోహర్ పరిశోధనా కేంద్రంలో పరిచయం చేశారు. ఉత్తర భారతదేశంలోని పచ్చని ప్రాంతాల గుండా ప్రయాణిస్తుంటే, లేత ఆకుపచ్చ రంగు మధ్య వేలాడుతున్న ఈ ప్రకాశవంతమైన రంగు పండ్లను మీరు గుర్తించవచ్చు. ఈ అధిక ఉత్పాదక చెట్టు ఆకులు. ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా పంజాబ్లో విస్తృతంగా పండించిన కిన్నో పోషక పదార్థాలతో నిండి ఉంది మరియు ఆరోగ్యకరమైన సిట్రస్ పండ్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. అధిక దిగుబడినిచ్చే పండు కాబట్టి, ఇది నారింజ కన్నా చౌకైనది. రుచి విషయానికి వస్తే కిన్నో దాని సిట్రస్ కజిన్ నుండి భిన్నంగా ఉంటుంది,

నారింజలో తీపి రుచి తీపి ఉంటుంది, కిన్నో యొక్క రుచి పుల్లని మరియు తీపి యొక్క సంపూర్ణ కలయిక. భారతదేశంలోని వినియోగదారులు ఈ పండు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను నెమ్మదిగా కానీ స్థిరంగా గుర్తిస్తున్నారు. మరియు సలాడ్లు మరియు రసాలకు జోడించడం ద్వారా ప్రయోగాలు చేస్తున్నారు. ఆరోగ్య స్పృహ ఉన్నవారు కిన్నోను చిరుతిండి ఎంపికగా తినడానికి ఇష్టపడతారు, ఎందుకంటే ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది మరియు జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఈ అద్భుత పండు యొక్క కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఇవి. ముఖ్యమైన ఖనిజాలు మరియు విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి, దాని యొక్క కొన్ని ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు వృద్ధాప్య సంకేతాలను తగ్గించడం, సెల్యులార్ మరమ్మత్తును పెంచడం, ప్రసరణ మరియు రక్తపోటును మెరుగుపరచడం, మంటను తగ్గించడం మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇది వైద్యం చేసే లక్షణాలు మరియు ఈ పండ్లలో ఉన్న విటమిన్ సి యొక్క గొప్ప మూలం శరీరంలో ఒక ప్రాథమిక యాంటీఆక్సిడెంట్గా పనిచేస్తుంది మరియు ఇది మీ శరీరానికి హాని కలిగించే ముందు ఫ్రీ రాడికల్స్ను నాశనం చేస్తుంది లేదా తటస్థీకరిస్తుంది. బహుళ ప్రయోజనాలతో కూడిన కిన్నో పండు తినడం ద్వారా ఎంత బద్ధకం లేదా అలసట అయినా కొట్టవచ్చు. ఇది ఫ్రక్టోజ్, గ్లూకోజ్ మరియు సుక్రోజ్లతో లోడ్ చేయబడినందున ఇది గొప్ప శక్తి బూస్టర్గా ఉపయోగపడుతుంది. మనం నివసించే ఒత్తిడితో నిండిన సమయాల్లో, మంచి ఆరోగ్యం మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. దీని అర్థం మంచి ఆహారం మరియు సాధారణ వ్యాయామ నియమాన్ని పాటించడం. మీ రోజువారీ ఆహారంలో భాగంగా కిన్నోను చేర్చడం ద్వారా, మీరు జీర్ణ సమస్యలను రౌగేజ్ (ఫైబర్ 12%) లో సమృద్ధిగా ఉంచుతున్నారు. ఇది మలబద్ధకం నుండి మీకు ఉపశమనం కలిగిస్తుంది మరియు క్లోమం యొక్క కార్యాచరణను తగ్గించడం గురించి చెప్పనవసరం లేదు. కిన్నో భారీ మొత్తంలో కార్బోహైడ్రేట్ మరియు నీటితో నిండి ఉంది, ఇది ఉత్తమ శక్తి వనరుగా పనిచేస్తుంది. ఇతర సిట్రస్ పండ్లతో పోల్చినప్పుడు, కిన్నోస్ 2.5 రెట్లు ఎక్కువ కాల్షియం కలిగి ఉంటుంది. మనకు తక్కువ కాల్షియం సంఖ్య ఉంటే ఎముకలు బలహీనపడతాయి కాని కిన్నోస్ తీసుకోవడం ఈ సమస్యను పరిష్కరించగలదు మరియు మీకు బలమైన ఎముకలు ఉన్నాయని నిర్ధారించుకోవచ్చు. సాన్స్ రసాయన లేదా పురుగుమందులను పండించిన మంచి నాణ్యమైన కిన్నో కొనడం ఈ అద్భుతమైన పండు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను ఆస్వాదించడానికి సరైన మార్గం. ఫైవ్ రివర్స్ కిన్నోలో మాట్లాడుతూ, మిస్టర్. పంజాబ్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ మంజీత్ సింగ్ బ్రార్ ఎండి "పంజాబ్ ఆగ్రోలో, మేము కిన్నో యొక్క ఉత్తమ రకాన్ని ఎన్నుకుంటాము మరియు డి–చేదు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రస్తుత కిన్నో సాగుదారులకు మరియు కొత్త సిట్రస్ పెంపకందారులకు మద్దతు ఇస్తున్నాము. తాజా, పరిశుభ్రమైన మరియు సహజమైన కిన్నోలను ఉత్పత్తి చేయడంలో / ప్రాసెస్ చేయడంలో మేము ముందంజలో ఉన్నాము. మరో మాటలో చెప్పాలంటే, సేంద్రీయంగా ఉండటంలో మా నమ్మకం ఉంది. మాతో వ్యవహరించే రైతులు తమ దిగుబడికి మంచి ధర లభిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. వారి తాజా పండ్లు మరియు కూరగాయలను నేరుగా మార్కెటింగ్ చేస్తామని మేము నమ్ముతున్నాము మరియు ఇతర దేశాలకు ఎగుమతి చేయడంలో కూడా వారికి సహాయపడతాము. కిన్నోకు ముఖ్యంగా మధ్యప్రాచ్య దేశాలలో చాలా డిమాండ్ ఉంది. " "ఆరోగ్యకరమైన ఆహారం రుచిలేనిదని విస్తృత వ్యాప్తి పురాణం ఉంది. కిన్నో ఈ పురాణాన్ని పూర్తిగా ధిక్కరిస్తున్నాడని నేను హామీ ఇవ్వగలను. ఇది ఒక పండు, ఇది తగినంత ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది మరియు రుచిలో ఎక్కువ స్కోర్లు కలిగి ఉంటుంది.

తదుపరిసారి, మీరు చిప్స్ ప్యాకెట్ కోసం చేరుకున్నప్పుడు, దానిలోని పోషక విలువ గురించి ఒక్కక్షణం ఆలోచించండి. దానికి సమాధానం పెద్ద సున్నా అని మీకు తెలుసని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. కాబట్టి మంచి నాణ్యమైన పండ్లు మరియు కూరగాయలను తినడం ద్వారా స్మార్ట్ మరియు ఆరోగ్యంగా ఉండండి. మీ పండ్ల ఎంపికను విస్తృతం చేయండి. కిన్నో రుచిని అన్వేషించండి. మీరు దీన్ని మీ ఆహార ప్రణాళికలో చేర్చడానికి ఎక్కువ సమయం. ఆరోగ్యంగా ఉండటానికి మీకు కారణం అవసరం లేదు. ఇది సరైన ఎంపిక చేసుకోవలసిన విషయం "అని డాక్టర్ ధారిని కృష్ణన్, పిహెచ్డి, ఆర్డి కన్సల్టెంట్ డైటీసీన్ తెలిపారు.

## మీకు నిరంతరం పొట్ట నొప్పిగా అనిపిస్తుందా? ఈ 11 హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించకండి!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): పొట్ట నొప్పి ఉండడానికి ప్రధాన కారణాలలో ఒకటి అనారోగ్యకరమైన ఆహారం తినడం. ఇది కాకుండా, ఒత్తిడి, ఎక్కువ మందులు వేసుకోవడం అనేవి కూడా పొట్ట నొప్పికి దారితీస్తాయి. పై కారణాల వల్ల పొట్ట నొప్పి వస్తే, కొన్ని రోజులు బానే ఉంటుంది, లక్షణాలు నిదానంగా బైటపడతాయి. కానీ, ఈ నొప్పి సమస్య ఎక్కువ రోజులు ఉంటె, అది ఆందోళనకు కారణమయి, ఇతర ప్రమాదకర ఆరోగ్య పరిస్థితులకు సూచన కావొచ్చు. కడుపు నొప్పి వల్ల ప్రధానంగా అంతర్గతంగా, బాహ్యంగా కడుపులో నొప్పి వస్తుంది. ప్రేగులలో అదనపు జీర్ణ ఆమ్లాలు స్రవించడం వల్ల ఇది సంభవిస్తుంది, పొట్టలో గ్యాస్ అదనంగా పెరుకోవడం వల్ల కూడా పొట్ట ఉబ్బరంగా ఉంటుంది. పొట్ట నొప్పి ఉన్నపుడు మీరు ఎక్కువ సమయం అసౌకర్యంగా, ఆహారం తీసుకున్నపుడు సమస్య అవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా, మీరు వేసుకునే దుస్తులు కూడా సమస్యగా అనిపిస్తాయి. కడుపు నిండుగా ఉంది అనే భావనతో పాటు, చికాకు కలిగించే శబ్దాలు కూడా వస్తాయి. తీవ్రంగా గమనిస్తే, కడుపు నొప్పి వల్ల థైరాయిడ్ పనిచేయకపోవడం, హార్మోన్ల అసమతుల్యత, గుండెల్లో మంట, ప్రేగులో సిండ్రోమ్ వంటి కొన్ని వైద్య పరిస్థితులకు కూడా కారణం కావొచ్చు. కాబట్టి, కడుపు నొప్పి ఎక్కువగా ఉంటె, హెచ్చరిక సూచనల పట్ల జాగ్రత్త వహించాలి. మీరు పరిశీలించాల్సిన కొన్ని హెచ్చరిక సూచనల జాబితా ఇక్కడ ఇవ్వబడింది. చూడండి...మీకు నిరంతరం పొట్ట నొప్పిగా అనిపిస్తుందా? ఈ 11 హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించకండి! 1.జీర్ణ సమస్యలు:కబుపు నొప్పి అనేది జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు అనే లక్షణాలకు మొదటి సంకేతం. జీర్ణ రుగ్మత, కడుపులో పుండు, ఉదరకుహర వ్యాధి, ప్రేగు సిండ్రోమ్ లో ప్రకోపం మొదలైనవి కొన్ని ప్రధాన జీర్ణ సమస్యలు. 2.ద్రవాల నిలుపుదల (ఎడిమా):మన శరీరంలోని ఉదరం, కటి ప్రాంతం సాధారణంగా ద్రవాలను కలిగి ఉంటుంది. ఉదరంలో, కటి భాగంలో ద్రవాలు అధికంగా చేరినపుడు, పొట్ట నొప్పికి దారితీస్తుంది. ఈ పరిస్థితినే ఒడేమ అని అంటారు. మరోవైపు, కాలేయ వ్యాధితో బాధపడే వ్యక్తీ కూడా కటి భాగంలో ద్రవాలు నిలిచిపోయి పొట్ట ఉబ్బరానికి దారితీసే ప్రమాదం ఉంది. 3. పెల్విక్ ఇంఫ్లమేటరీ డిసీజ్:జ్వరంతో పాటు, కటి భాగంలో నొప్పి, చాలాకాలంగా పొట్ట నొప్పి వంటి ప్రధాన ;కారణాలు పెల్విక్ ఇంఫ్లమేటరీ డిసీజ్ కి కారణం కావొచ్చు. ఈ జబ్బు లైంగిక సంపర్కం వల్ల లేదా పునరుత్పత్తి అవయవాలు ఇన్ఫెక్షన్ కి గురయినపుడు సంభవిస్తుంది.

## స్పైసి శంకర్పాలి రెసిపీ : ఇంటిలో నమక్ పారా ఎలా తయారుచేయాలి



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): స్పైసి శంకర్పాలి అనేది మహారాష్ట్ర నుండి వచ్చి ప్రసిద్ధి చెందిన భారతీయ వంటకం. దీనిని నమక్ పారా అని కూడా పిలుస్తారు. ఈ స్నాక్ ని సాయంత్రం టీ సమాయంలో మరియు పండుగల సమయంలో తయారుచేస్తారు. స్పైసి పిండిని డైమండ్ ఆకారంలో ముక్కలు కోసి నూనెలో డీప్ ఫ్రై చేసి నమ్కీన్ శంకర్పాలిని తయారుచేస్తారు. ఇవి కరకరలాడుతూ క్రిస్పీగా ఉంటాయి. ముఖ్యంగా వర్షాకాలంలో.వేడి వేడి టీతో స్పైసి శంకర్పాలి తింటే చాలా బాగుంటుంది. స్పైసి శంకర్పాలిని తయారుచేయటం చాలా సులభం. కానీ కొంత సమయం పడుతుంది. ఈ స్నాక్ సిద్ధం చేయటానికి సమయం పడుతుంది. కానీ వేగించటానికి మాత్రమే సమయం ఎక్కువ తీసుకుంటుంది. కాబట్టి మీరు ఇంటిలో తయారుచేయాలని అనుకుంటే ఈ వీడియో మరియు స్టెప్ బై స్టెప్ ఫొటోలతో ఉన్న తయారి విధానంను చూడండి. కరా శంకర్పాలి రెసిపీ వీడియోకరా శంకర్పాలి రెసిపీ స్టెప్ బై స్టెప్1. పెద్ద బౌల్ లో అరకప్పు మైదా తీసుకోవాలి. 2.1. ఒక స్పూన్ ఎర్ర కారం వేయాలి. 2.2. రుచికి సరిపడా ఉప్పు వేయాలి. 3.1. ఒక చిన్న పాన్ లో 6 టేబుల్ స్పూన్ల నూనెను వేడి చేయాలి. 4.1. మైదా పిండిలో వేడి నూనె కలపాలి. 4.2. బాగా కలపాలి. 5. కొంచెం నీటిని కలుపుతూ మృదువైన మెత్తని పిండిలా కలపాలి. 5.1. 6 టేబుల్ స్పూన్ల నీటిని కలపాలి. 5.2. మృదువైన మెత్తని పిండిలా కలపాలి. 6.1. 5 నిమిషాల పాటు అలా వదిలేయాలి. 7.1. పిండిని సమాన భాగాలుగా విభజించాలి. 7.2. ఒకొక్క భాగాన్ని బంతి ఆకారంలో చేయాలి. 8.1. రోలింగ్ పిన్ ఉపయోగించి రోటి మాదిరిగా చేయాలి. 9.1. నిలువుగా పొడవు స్ట్రిప్స్ కట్ చేయాలి. 9.2. ఆ తర్వాత క్రాస్ గా డైమండ్ ఆకారంలో చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. 10.1. పాన్ లో నూనె పోసి వేడి చేయాలి. (వేగించటానికి)11.1. మృదువైన డైమండ్ ముక్కలను ఒక దాని తర్వాత ఒకటి నూనెలో వేయాలి. 12.1. మీడియం మంట మీద గోల్డ్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేగించాలి. 13.1. 5 నిముషాలు చల్లారాక సర్వ్ చేయాలి.

# విష్ణు వక్షస్థల స్థితాయ నమః అని శ్రీమహాలక్ష్మికి పేరు ఎందుకొచ్చింది?



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): ఒక రోజు వైకుంఠంలో లక్ష్మీదేవి శ్రీహరికి సేవలు చేస్తుండగా, సంతుష్టుడైన శ్రీహరి, ఏం వరం కావాలో కోరుకోమన్నాడు. అందుకామె ఏ భార్య అయినా భర్త అనురాగాన్నే కోరుకుంటుంది. మీ అనురాగం నాకు పుష్కలంగా లభిస్తున్నప్పుడు నాకంటే అదృష్టవంతురాలెవరు ఉంటుంది చెప్పండి అని అంది. ఆమె మాటలను విన్న శ్రీహరి, అమెకు పరమేశ్వరానుగ్రహం కూడా కావాలని, ఆయనను ప్రసన్నం చేసుకోమని చెబుతాడు. తద్వారా, ఓ లోకోపకారం కూడా జరుగనున్నదని శ్రీహరి పలుకుతాడు. అలా శ్రీహరి అనుజ్ఞను పొందిన లక్ష్మీదేవి, భూ లోకానికి చేరుకుని తపస్సు చేసుకునేందుకు తగిన స్థలాన్ని వెదుకుతుండగా, అటుగా వచ్చిన నారదుడు అనువైన చోటును చూపిస్తాడు. అయన సూచన ప్రకారం శ్రీశైల క్షేత్ర సమీపంలోని పాతాళ గంగను చేరుకుని ఓ అశ్వత్థ వృక్షం నీడన తపస్సు మొదలు పెట్టింది. అయితే, తపస్సును ప్రారంభించే ముందు గణపతిని ప్రార్థించకుండా పొరపాటు చేసింది. అందుకు కోపగించుకున్న వినాయకుడు లక్ష్మీదేవి తపస్సుకు ఆటంకం కలిగించమని సరస్వతీదేవిని ప్రార్థిస్తాడు. గణనాథుని విన్నపం మేరకు, లక్ష్మీదేవి తపస్సుకు విఘ్నాలు కలుగజేయ సాగింది సరస్వతీదేవి. లక్ష్మీదేవి ఎంతగా శివ పంచాక్షరీ జపం చేద్దామనుకున్నప్పటికీ తపస్సుపై ఆమె మనస్సు లగ్నం కాకపోవడంతో దివ్యదృష్టితో అసలు సంగతిని గ్రహించిన లక్ష్మీదేవి, వినాయక వ్రతాన్ని చేసి ఆయన అనుగ్రహన్ని పొందుతుంది. ఆనాటి నుండి ఘోర తపస్సు చేయసాగింది లక్ష్మీదేవి. అయినా పరమేశ్వరుడు ప్రత్యక్షం కాలేదు. ఆమె చట్టూ పుట్టలు పెరిగి, అనంతరం ఆమె దేహం నుండి దివ్య తేజోమయి అగ్ని బయటకు వచ్చి సమస్తలోకాలను దహించడానికి బయలుదేరింది. అది చూసిన ఋషులు, దేవతలు పరమేశ్వరునికి మొర పెట్టుకున్నారు. అప్పుడు పరమశివుడు నందీశ్వరుని భూ లోకానికి పంపాడు. ఒక బ్రాహ్మణుని వేషంలో లక్ష్మీదేవి వద్దకు వచ్చిన నందీశ్వరుడు, ఆమె అభీష్ఠం నెరవేరలంటే రుద్ర హోమం చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోమని చెప్పాడు. అయితే స్వామి నివేదనకు ఒక శరీరావయాన్ని సమర్పించాలని చెప్పి వెళ్ళిపోయాడు. వెంటనే లక్ష్మీదేవి సప్తర్షులను ఋత్విక్కులుగా నియమించుకుని ఏకాదశి రుద్ర యాగాన్ని ప్రారంభించింది. యాగం నిర్విఘ్నంగా ముగియడంతో, హోమ గుండం నుంచి ఓ వికృత రూపం బయటకు వచ్చి ఆకలి, ఆకలి అని కేకలు వేయసాగింది. అప్పుడు లక్ష్మీదేవి తన ఖడ్గంతో తన వామ భాగపు స్తనాన్ని ఖండించి శక్తికి సమర్పించబోగా, ఆ శక్తి స్థానంలో పరమేశ్వరుడు ప్రత్యక్షమై, లక్ష్మీ దేవిని కరుణించి, ఆమె వక్షభాగంలో ఏలాంటి లోపం లేకుండా చేసి, వరం కోరుకోమన్నాడు. అప్పుడామె సర్వవేళలా తనకు శివానుగ్రహం కావాలని ప్రార్థించింది. అందుకు ప్రసన్నుడైన పరమశివుడు, తథాస్తు నీవు విష్ణు వక్షస్థలంలో స్థిరంగా ఉంటావు. నీ నామాల్లో విష్ణు వక్షస్థల స్థితాయ నమః అని స్తుతించిన వారికి అష్టైశ్వర్యాలు లభిస్తాయి. నీ నివేదిత స్థనాన్ని ఈ హోమ గుండం నుంచి ఓ వృక్షంగా సృష్టిస్తున్నాను. దీనిని భూ లోకవాసులు బిల్వవృక్షంగా పిలుస్తారు.

# సంతాన ప్రాప్తికి స్త్రీలు అలా చేస్తే...



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): సంతానం లేనివారి బాధ వర్ణనానీతం. సంతానం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం కనబడదు. ఐతే ఆధ్యాత్మికంగా కొన్ని చేస్తే ఫలితం వుంటుందంటున్నారు ఆధ్యాత్మికవేత్తలు. అవేంటో చూద్దాం. 1. సంతానప్రాప్తి కోసం ఇష్టకామ్య సింధూర తిలకాన్ని ధరించండి. హనుమంతుని మందిరంలో రాగి దానం చేయండి. 2. సంతానప్రాప్తి కోసం గోధుమపిండి ఉండలుచేసి, వాటిలో కొద్దిగా శనగపప్పు, పసుపు కలిపి ఆవుకు తినిపించండి. 3. సంతానం కోసం బాధ పడుతుంటే, తోటపని చేయండి. కొత్తకొత్త మొక్కలను నాటి, వాటి సంరక్షణ చేయండి. 4. ఇంటి బయటకు వచ్చి, నల్లని ఆవు చుట్టూ తలపై చెయ్యి ఉంచుకుని ప్రదక్షిణ చేయాలి. తప్పకుండా సంతానప్రాప్తి కలుగుతుంది. 5. స్త్రీలు ప్రతిరోజు రావిచెట్టుకు ప్రదక్షిణలు చేస్తూ, అక్కడ దీపారాధన చేస్తే వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. 6. సంతానప్రాప్తి కలగాలంటే వెదురు మొలకలను తీసుకొని, దానితో శివలింగం చేసి పూజ చేయాలి. కొద్దికాలంలోనే సంతానప్రాప్తి కలుగుతుంది.

# ఖుల్‌జా సిమ్లా



హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లా.. 'క్వీన్ ఆఫ్ ద హిల్‌స్టేషన్స్'గా గుర్తింపు పొందింది. ప్రకృతి అందాలు, హిమాలయాల సోయగాలు తురిమి పెట్టుకున్న ఈ సుందర ప్రదేశంలో అన్నీ చిత్రాలే! వాటిలో ఒకటి సిమ్లా-కాల్కా రైల్వేలైను. కొండల అంచున, గుహల గుండా సాగే 96 కిలోమీటర్ల ప్రయాణం జీవితానికి సరిపడా అనుభూతినిస్తుంది. ఇప్పుడు ఆ ప్రయాణం మరింత మనోహరంగా సాగనుంది. న్యారోగేజ్ మీద సాగే బుల్లిరైలుకు.. ఇప్పుడో కొత్త కోచ్ వచ్చి చేరింది. అద్దాలతో ముస్తాబైన విస్టాడోమ్ బోగీ.. సిమ్లా-కాల్కా దారిలోని అందాలను పూర్తిగా కళ్లముందుంచనుంది. ప్రయాణంలో హిమపాతాన్ని ఆస్వాదించేలా చేయనుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా విస్టాడోమ్ కోచ్‌ను వినియోగించారు. మరోవారం రోజుల్లో.. ఈ బోగీ పూర్తిస్థాయిలో పట్టాలెక్కనుంది. 36 మంది సీటింగ్ కెపాసిటీ ఉన్న విస్టాడోమ్ కోచ్ సిమ్లా వచ్చే పర్యాటకులను మరింత అలరించనుంది.

# మనసే జలపాతం




హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): చినుకు పడితే... పుడమి పులకరిస్తుంది.. జడివాన కొడితే.. వాగు ఉరకలేస్తుంది.. వాగు అడవులు దాటి... కోనలు తిరిగి.. కొండలు చేరుతుంది.. ఉరుకులు పరుగులతో కొండను దిగుతుంది. దుమికే ఆ వాగును శిరస్సెత్తి చూస్తే మనసు పరవళ్లు తొక్కుతుంది.. ఆకాశం నుంచి పాలసంద్రం నేలకు దిగుతున్న దృశ్యం... తుంపర్ల పన్నీరు జల్లి మనల్ని ఆహ్వానిస్తుంది.. జలసవ్వడుల తోరణం కట్టి రమ్మంటుంది. పాలనురుగులో తడిసి పొమ్మంటుంది. రండి మరి! జలపాతాలెన్నో పిలుస్తున్నాయ్ వెళ్లొద్దాం!నాలుగు పాయల నజరానా జోగ్‌ఫాల్స్, కర్ణాటకకర్ణాటక ట్రావెలోకంలో అద్భుతమైన ప్రదేశం జోగ్‌ఫాల్స్. పచ్చని పశ్చిమకనుమల్లో అతిఎత్తయిన జలపాతమిది. 830 అడుగుల ఎత్తు నుంచి జాలువారే నీటిధారలు పర్యాటకులను ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి. శరావతి నదీ జలాలు నాలుగు పాయలుగా చీలి కిందికి దూకుతాయి. అవే రాజు, రాణి, రోరర్, రాకెట్. రాజుపాయలోని జలాలు నిర్మలంగా, రాజసంగా జాలువారితే.. రాణిపాయలోని నీళ్లు ఒయ్యారాలు ఒలకబోస్తూ, వంపులు తిరుగుతూ సొంపుగా కనిపిస్తాయి. రోరర్ పాయ జలాలు పెద్దపెద్ద ధ్వనులు చేస్తూ దుముకుతాయి. రాకెట్ పాయలోని నీళ్లు సన్నని ధారగ పడినా.. అత్యంత వేగంగా కిందికి దూసుకొస్తాయి. ఇలా వీటి స్వభావాల రీత్యా ఆ పేర్లు పెట్టారు. జలపాతం అడుగు భాగానికి చేరుకోవడానికి 1400 మెట్లు ఉంటాయి. జలపాతం కిందికి పర్యాటకులను అనుమతించడం లేదు. వ్యూపాయింట్ నుంచి చూడొచ్చు. నిండుగా పచ్చదనంతో అలరించే కొండల మధ్య జాలువారే ఈ జలపాతాన్ని వీక్షించడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. జలపాతం దగ్గర సాయంత్రం పూట జరిగే లేజర్ లైట్‌షో చాలా బాగుంటుంది. రవాణా మార్గం: హుబ్లీ నుంచి 161 కి.మీ, మంగళూరు నుంచి 220 కి.మీ దూరంలో జోగ్‌ఫాల్స్ ఉంటుంది. సికింద్రాబాద్, విజయవాడ, విశాఖ నుంచి హుబ్లీకి రైళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి ప్రైవేట్ వాహనాల్లో జోగ్‌ఫాల్స్ చేరుకోవచ్చు. లి హైదరాబాద్ నుంచి మంగళూరుకు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. మంగళూరు నుంచి ట్యాక్సీల్లో జోగ్‌ఫాల్స్ చేరుకోవచ్చు. సౌకర్యాలు: జలపాతం సమీపంలో గెస్ట్‌హౌస్‌లు, హోటళ్లకు కొదువ లేదు. చాలామంది పర్యాటకులు మంగళూరు, మురుడేశ్వర్‌లో బస చేస్తుంటారు. ఇవీ చూడండి లి భీమునిపాదం, మహబూబాబాద్ జిల్లా లి ఎత్తిపోతల, గుంటూరు జిల్లా లి తలకోన, చిత్తూరు జిల్లా లి భైరవకోన, ప్రకాశం జిల్లా లి అమృతధార, మారేడుమిల్లి లి పెంచలకోన, నెల్లూరుమన నయాగరా బొగత, జయశంకర్ భూపాలపల్లి జిల్లాఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని పామనూరు కొండల్లో పుట్టిన పిల్ల కాలువా.. ఏరులా మారి.. వాగులా ఉరకలేసి.. వనవిహారం చేసి.. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండలం చీకుపల్లి దగ్గరికి వచ్చేసరికి.. యాభై అడుగుల ఎత్తు నుంచి జలజల సవ్వడితో భుగభుగ పొగలు కక్కుతూ దూకుతుంది. అందుకే ఈ జలపాతానికి బొగత అన్న పేరు వచ్చింది. ఇది అచ్చంగా ప్రపంచ ప్రఖ్యాత నయాగరా జలపాతంలా.. గుర్రపు నాడా ఆకారంలో ఉంటుంది. వర్షాకాలం మొదలు నిండుగా ప్రవహిస్తూ.. పర్యాటకులను ఆకర్షిస్తుంటుంది. వేగంగా దుమికే జలధారలతో జలపాతం కింద భారీ గుండాలు ఏర్పడ్డాయి. దేవతలు వచ్చి వీటిలో స్నానం చేస్తారని స్థానికుల విశ్వాసం. అందుకే బొగత జలపాతాన్ని స్థానికులు పుణ్యతీర్థంగా భావిస్తారు. కొంతకాలంగా ఈ జలపాతానికి పర్యాటకుల తాకిడి ఎక్కువవుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల నుంచి తరలివస్తున్నారు. జలపాతం దగ్గర నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది. జాగ్రత్తగా ఉండాలి. రవాణా మార్గం: బొగత జలపాతం వరంగల్ నుంచి 135 కి.మీ దూరంలో ఉంటుంది. ఏటూరునాగారం నుంచి 24 కి.మీ దూరంలో ఉంటుంది. హైదరాబాద్, వరంగల్ నుంచి ఏటూరునాగారానికి బస్సు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి బొగత జలపాతానికి ఆటోలు, ట్యాక్సీలు అందుబాటులో ఉంటాయి. సౌకర్యాలు: జలపాతం దగ్గర ఎలాంటి వసతులు ఉండవు. చిరుతిళ్లు తప్ప.. భోజనం లభించదు. ఏటూరునాగారంలో బస చేయాల్సి ఉంటుంది. అద్దిరిపోద్ది అత్తిరిపల్లి,కేరళ పశ్చిమ కనుమల్లో నెలకొని ఉన్న కేరళలో అద్భుతమైన జలపాతాలు ఎన్నో! ఇక్కడి షోలయార్ శ్రేణుల ప్రారంభంలో చాలకుడి నదిపై ఉన్న అత్తిరిపల్లి జలపాతం అద్భుతంగా ఉంటుంది. దట్టమైన అడవిలో ఉన్న ఈ జలపాతాన్ని వీక్షించడానికి విదేశీ పర్యాటకులు కూడా వస్తుంటారు. 80 అడుగుల ఎత్తు నుంచి 330 అడుగుల వెడల్పుతో చిన్నాపెద్ద పాయలతో చూపరులను కట్టిపడేస్తుంది. అల్లంత దూరం నుంచే జలపాత హోరు చెవిన పడుతుంది. దగ్గరికి వెళ్లే కొద్దీ.. ఆశ్చర్యం కలుగుతుంది. జలపాతంలో నీళు చాలా వేగంగా ప్రవహిస్తుంటాయి. చాలా అప్రమత్తంగా ఉండాలి. అత్తిరిపల్లి పరిసరాల్లో ట్రెక్కింగ్, రివర్ రాఫ్టింగ్ వంటి సాహస క్రీడలకు అవకాశం ఉంది. ఈ ప్రాంతం వలస పక్షులతో సందడిగా ఉంటుంది. దేశవిదేశాల నుంచి తరలివచ్చిన పక్షుల కువకువరాగాలు జలపాత హోరుకు కోరస్‌గా వినిపిస్తాయి. రవాణా మార్గం: అత్తిరిపల్లి జలపాతం.. త్రిశూర్ నుంచి 59 కి.మీ, కొచ్చిన్ నుంచి 70 కి.మీ దూరంలో ఉంటుంది. ఈ రెండు ప్రాంతాల నుంచి బస్సులు, ప్రవేట్ ట్యాక్సీల్లో జలపాతానికి చేరుకోవచ్చు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం నుంచి కొచ్చిన్, త్రిశూర్‌కు రైళ్లు అందుబాటులో ఉంటాయి. సౌకర్యాలు: జలపాతం సమీపంలో ప్రభుత్వ, ప్రైవేట్ వసతి గృహాలు ఉన్నాయి. భోజన వసతి అందుబాటులో ఉంది.సరిహద్దు సౌందర్యం హొగెనెక్కల్, కర్ణాటకకావేరి నదిపై ఎన్నో జలపాతాలు ఉన్నాయి. వాటిలో అద్భుతమైనది హొగెనెక్కల్. దాదాపు 62 అడుగుల ఎత్తు నుంచి జలరాశులు పొగలు కక్కుకుంటూ దూకుతాయి. ఇది కర్ణాటక-తమిళనాడు సరిహద్దులోని మేలగిరి పర్వత శ్రేణుల్లో ఉంటుంది. కన్నడలో హొగె అంటే 'పొగ' అని, కల్ అంటే 'రాళ్లు' అని అర్థం. కావేరి జలాలు వేగంగా ప్రవహిస్తూ.. బండరాళ్లపై దూకడం వల్ల నీటి తుంపర్లతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంటుంది. అందుకని ఈ జలపాతం పేరు హొగెనెక్కల్‌గా స్థిరపడింది. మేలగిరి కొండల్లోని పచ్చదనం, జలపాతం సోయగాలు.. పర్యాటకులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి. హొగెనెక్కల్ పరిసరాల్లో ట్రెక్కింగ్ అవకాశం ఉంది. జలపాతం దిగువన తెప్పల్లో విహారం సినిమా సీన్లను తలపిస్తుంది. పదుల సంఖ్యలో తెప్పలు కావేరి నదిలో గింగిరాలు కొడుతూ తిరుగుతుంటాయి. వర్షాకాలం, శీతాకాలంలో జలపాతం కనువిందు చేస్తుంది. ఇక్కడికి సమీపంలో రిసార్ట్స్, రెస్టారెంట్లు బోలెడున్నాయి. రవాణా మార్గం: హొగెనెక్కల్ జలపాతం బెంగళూరుకు సుమారు 130 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. సౌకర్యాలు: రెస్టారెంట్లు, లాడ్జిలు ఉన్నాయి. ఆహారానికి ఇబ్బంది ఉండదు. చల్లని జల్లు కటికి, విశాఖపట్టణంఆంధ్రా ఊటీ అరకులోయ విహారానికి వెళ్లినవాళ్లు బొర్రాగుహలు చూశాక ఆశ్చర్యానికి లోనవుతారు. గుహలోని సహజంగా ఏర్పడిన శిల్పాకృతుల గురించే మాట్లాడుకుంటూ కటికి జలపాతానికి పయనమవుతారు. కొంత దూరం ట్యాక్సీల్లో ప్రయాణం. అప్పుడు కూడా గుహ ముచ్చట్లే! ఆ తర్వాత ఓ కిలోమీటర్ నడవాల్సి ఉంటుంది. నడక దారిలోనూ బొర్రా సంగతులే! ఈ మాటలకు అడ్డుతగులుతూ ఎక్కడి నుంచో జలజలమని సవ్వడి.. అడుగులు వేసే కొద్దీ.. జలపాతగీతం మరింత మధురంగా చెవిన పడుతుంటుంది. గుహల ముచ్చట్లు గాల్లో తేలిపోతాయి. చిక్కగా పరుచుకున్న చెట్ల మధ్యలో నుంచి వంగి వంగి వెళ్తే.. ఆనందాశ్చర్యాలు ఒకేసారి కలుగుతాయి. 350 అడుగుల ఎత్తునుంచి దూకే జలపాతం. జలధారల నుంచి విడివడిన నీటి బిందువులు సూదిమొనల్లా గుచ్చుకుంటాయి.

మంచుకరిగి మీద పడుతోందా అన్నంత చల్లగా ఉంటాయా నీళ్లు. ఇంతటి మనోహరమైన దృశ్యం చూశాక.. అందరూ జలపాతం కిందికి చేరుకుంటారు.

నిమిషాలు.. గంటలు.. అక్కడే కేరింతలు కొడుతూ ఉండిపోతారు. వర్షాకాలం మొదలయ్యే కటికి సోయగాలు వేసవి వచ్చేవరకూ కొనసాగుతాయి. రవాణా మార్గం: కటికి జలపాతం బొర్రాగుహలకు 7 కి.మీ దూరంలో ఉంటుంది.

విశాఖపట్నం నుంచి ఉదయం ఐదు గంటలకు కిరోండూల్ పాసింజర్ రైలులో బొర్రాగుహలకు చేరుకోవాలి. అక్కడి నుంచి ప్రైవేట్ వాహనాల్లో జలపాతానికి కిలోమీటర్ దూరం వరకు వెళ్లొచ్చు. ఆపై కాలినడకన వెళ్లాలి. సౌకర్యాలు: కటికి జలపాతానికి వెళ్లే నడకదారిలో చిరుతిళ్లు లభిస్తాయి. బొర్రాగుహల దగ్గర బస, భోజన వసతులు ఉన్నాయి.

# రాఘవేంద్ర స్వామి మహిమ ఎంతటిదో చూడండి...



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): వెంకన్న అనే భక్తుడు రాఘవేంద్రస్వామిని అనేక సంవత్సరముల నుండి అత్యంత భక్తి శ్రద్ధలతో సేవిస్తున్నాడు. అతను భక్తితో నీరు తెచ్చి, పూజాది కైంకర్యాలను, సపర్యలను చేస్తున్నాడు. అతని భక్తికి మెచ్చి రాఘవేంద్రస్వాముల వారు నీకేమి కావాలి.... అని అడిగినప్పుడల్లా వెంకన్న ఏమి వద్దని చెబుతున్నాడు. కానీ చిత్రదుర్గానికి వచ్చినప్పుడు మాత్రం తనకు ముక్తిని ప్రసాదించమని వేడుకున్నాడు.

దానికి రాఘవేంద్రులవారు ఇది చాలదు, నీవు అన్ని విధాల సంసిద్ధుడు కావాలి అన్నారు. అప్పుడు వెంకన్న తమరి ఆదేశాన్ని పాటిస్తాను అనుమతివ్వండి అన్నాడు. అప్పుడు స్వామి వారు స్నానం సంధ్యావందనాలు ముగించుకుని రా అన్నారు. వచ్చిన వెంటనే పంచగవ్యాదులను ప్రాశనం చేయించి ప్రాయశ్చిత్తాదులను చేయించారు. ఆ తరువాత ఎండుకట్టెలతో చితిని పేర్చి అగ్ని ప్రజ్వలనం చేయించి ఆతనిని అగ్నిలో దూకమని ఆజ్ఞాపించారు. అతను కూడా నిశ్చల మనసుతో అగ్నికి ప్రదక్షిణ చేసి అగ్నిలోకి దూకాడు. అప్పుడు అక్కడ ఉన్నవారంతా అవాక్కై చూస్తూ గుసగుసలాడుతున్నారు. అంతలో దేవ విమానం వచ్చింది.

అందులో దివ్యశరీరధారియైన వెంకన్నని ఎక్కించుకుపోతున్నారు. అప్పటి ఘంటానాధం, దేవదుందుభులు పుష్పవృష్టికి అందరూ అవాక్కయ్యారు. మోక్షప్రదాత సాక్షాత్తు శ్రీహరి కూడా అతని అనుమతితో ఆంజనేయుడి మోక్షాన్ని ఇవ్వగలరు. ఆంజనేయుని మూలంగా శ్రీహరితో మోక్షాన్ని ఇప్పించే సామర్థ్యం గలవారు రాఘవేంద్ర స్వాములవారు. ఈ వార్త దశదిశలా వ్యాపించి అందరికీ రాఘవేంద్రస్వాములవారి మహిమ తెలిసిపోయింది. అలా రాఘవేంద్ర స్వామివారు భక్తుని కోరికను మన్నించి వెంకన్నను ఆద్యాత్మక పరంగా సంసిద్ధుని చేసి మోక్షాన్ని ప్రసాదించాడు.

# బల్లిపాటు శకునం మంచిదేనా?

హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): సాధారణంగా అందరి ఇంట్లోను బల్లి కనిపిస్తుంటుంది. అది ఇంట్లోకి వచ్చే కీటకాలను ఆహారంగా స్వీకరిస్తుంది. అందువలన ఎవరు కూడా వాటిని ఇంట్లో నుంచి తరిమివేసే ఆలోచన చేయరు. అవి హాని చేసేవి కూడా కాకపోవడం వలన ఎవరూ వాటిని అంతంగా పట్టించుకోరు. అయితే బల్లి కుడా శకునం పలుకుతుందని, బల్లిపాటుకి ఫలితం ఉంటుందని పరిశోధనలో చెప్పబడుతోంది. బల్లి చేసే ఒక చిత్రమైన ధ్వనిని అది పలికే శకునంగా భావిస్తుంటారు. అది ఏమిటనే విషయాన్ని కనుక్కోవడానికి పెద్దగా ఆసక్తిచూపరు. కాని మీద బల్లి పడిందంటే మాత్రం దాని ఫలితం ఎలా ఉంటుందనే విషయంగా ఆందోళన చెందుతుంటారు.

ఆ విషయంలో తమ సందేహం నివృత్తి చేసుకునేంత వరకు స్థిమితంగా ఉండలేకపోతారు. సాధారణంగా బల్లులు పైకప్పును, గోడలను, తలుపులను, కిటికీ రెక్కలను అంటిపెట్టుకుని కనిపిస్తుంటాయి. ఏదో ఒక సందర్భంలో అవి మీద పడడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో శరీరంపై గల వివిధ ప్రదేశాల్లో ఒక్కోచోట బల్లిపడడం వలన ఒక్కోఫలితం చెప్పబడుతోంది. కొన్ని ప్రదేశాల్లో బల్లిపాటు మంచి ఫలితాలనిస్తాయి. మరికొన్ని ప్రదేశాల్లో అది చెడు ఫలితాలను ఇస్తుందని జ్యోతిష్య నిపుణులు తెలియజేశారు. ఇక మంచిఫలితాల విషయానికి వస్తే పాదాల దగ్గర నుండి బల్లిపైకి పాకడం వలన మంచి జరుగుతుందని స్పష్టం చేయబడుతోంది. వీడియోలో మరికొన్ని విషయాలు.

# వంటింటిని ఎలా అమర్చుకోవాలంటే?



హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): వంటిల్లు అందరికి చాలా ముఖ్యమైనది. ఈ వంటింటికి దిక్కులు, స్థలాలు, రంగులు చాలా ముఖ్యమని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. ఈ నియమాలన్నీ దక్షిణ, పడమర దిశగా ఉండవలెను. కాబట్టి ఇంటిని కట్టుకునేటప్పుడు వంటింటిని దక్షిణ, పడమర దిశగా అమర్చుకుంటే మంచిది. అలాకాకుంటే ఉత్తరం లేదా తూర్పు దిశగా కూడా అమర్చుకోవచ్చును. కిటికీలను పడమర దిశగా చెరుకునేలా కట్టించికోవాలి. ఇలా వంటింటిని నిర్మించుకున్న తరువాత అక్కడికి కావలసిన వస్తువులు అన్నింటినీ కూడా దక్షిణ, పడమర దిశగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా మీరు వంటచేయు దిశ పడమర దిశగా ఉండవలెనని వాస్తు నిపుణులు చెబుతున్నారు. స్టౌవ్ దక్షిణ, పడమర దిశగా ఉన్నప్పుడు సింక్‌ను ఉత్తర, తూర్పు దిశగా ఉంచుకోవాలి. మీ వంటింటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో అప్పుడే ఇళ్లు కూడా సంతోషంగా ఉంటుంది.

# విహంగ యానంలో...ఆఫర్ల వాన

హైదరాబాద్, (ఏ.ఎం.ఎస్): నేడే బుక్ చేసుకోండి.. నాలుగు నెలలు నాలుదిక్కులూ చుట్టేసి రండి! అంటున్నాయి విమానయాన సంస్థలు. మాన్‌సూన్ సేల్స్ పేరిట దాదాపు అన్ని ఎయిర్‌లైన్స్ ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా దేశీయ ప్రయాణ ఛార్జీలను వెయ్యి రూపాయలకు తగ్గించాయి.

సాధారణంగా వర్షాకాలంలో పర్యాటకం కాస్త మందగిస్తుంది. ప్రయాణికుల డిమాండూ తగ్గుతుంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఊరించే ధరల్లో ఊహించని ప్రయాణం అంటూ యాత్రికులను స్వాగతిస్తున్నాయి విమానయాన సంస్థలు. దేశీయ విమాన ఛార్జీలతో పాటు అంతర్జాతీయ టికెట్ ధరలపైనా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. రూ.999 దేశీయ రూట్లలో రూ.999కే (ప్రారంభ ధర) టికెట్లు ఇస్తోంది స్పైస్‌జెట్. జులై 4 నుంచి 8వ తేదీ వరకు మాన్‌సూన్ తగ్గింపు టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. జులై నుంచి అక్టోబర్ వరకు ఏ తేదీలోనైనా అడ్వాన్స్‌గా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. రూ.1,000 తగ్గింపు 'మీ తదుపరి గమ్యం కోసం ఎదురు చూడండి' అంటూ జెట్ ఎయిర్‌వేస్ ప్రయాణికులను ఆకర్షిస్తోంది. డొమెస్టిక్ రూట్లలో ఎకానమీ క్లాస్ టికెట్లపై రూ.1,000 తగ్గింపు ప్రకటించింది. అంతర్జాతీయ ప్రయాణ టికెట్లపై రూ.2,500 రాయితీ కల్పిస్తోంది. ప్రత్యేక ఆఫర్ ఈ నెల 31 వరకు అందుబాటులో ఉంటుంది. రూ.1,299 ఎయిర్ ఆసియా సంస్థ డొమెస్టిక్ టికెట్లను రూ.1,299 (ప్రారంభ ధర) అందిస్తోంది. దిల్లీ, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నైతో పాటు దేశంలోని మరిన్ని ప్రధాన నగరాల ప్రయాణానికి ఈ ఆఫర్ వర్తింపజేసింది. జులై 8వ తేదీ వరకు టికెట్లు బుక్ చేసుకునే సౌలభ్యం ఉంది. 2019 జనవరి 31లోపు ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తోంది. రూ.1,199 గో ఎయిర్ సంస్థ డొమెస్టిక్ విమాన టికెట్లను రూ.1,199కే (ప్రారంభ ధర) అందిస్తోంది. మాన్‌సూన్ స్పెషల్ బుకింగ్ నేటితో ముగియనుంది. ఈ నెల 10 నుంచి సెప్టెంబర్ 30 మధ్య ప్రయాణాలకు టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా.

**-అల్ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో 9వ టాస్క ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.**

**జగిత్యాల :** వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 9 వ టాస్క ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వయోధికుల హక్కుల పరిరక్షణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్ల ను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు. టాస్క ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలను వివరించారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,,కే.సత్యనారాయణ,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు,,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మహిళా జేఏసీ నాయకురాల్లు జలజ,కరుణ,లక్ష్మి,పద్మ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఎన్నికలు నిర్వహణకు 853 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు.**

**జగిత్యాల :** జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రెండవ విడతకి సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్ ,946 వార్డ్ లకు పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (853 ) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (57) రూట్స్ లలో సిబ్బంది



అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్,పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు అన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**మండలాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల, :** పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.శనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ రెండవ విడత పోలింగ్ జరిగే సారంగాపూర్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో



తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జోనల్ ఆఫీసర్ మదన్ మోహన్, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటున్న రాసూరు లక్ష్మి, బుచ్చయ్య

**కోహెడ :** గొట్లమిట్ట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రాసూరు లక్ష్మి, బుచ్చయ్య ప్రజల నుంచి విశేష స్పందన: గొట్లమిట్ట గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రాసూరి లక్ష్మి, బుచ్చయ్య గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని గ్రామస్తులతో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి రాసూరి లక్ష్మి, బుచ్చయ్య మాట్లాడుతూ. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..రాసూరు లక్ష్మి, బుచ్చయ్య కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. సర్పంచి అభ్యర్థి



రాసూరు లక్ష్మి, బుచ్చయ్య ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, గొట్లమిట్ట గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న రాసూరి లక్ష్మి, బుచ్చయ్య భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని గొట్లమిట్ట గ్రామస్తులను వేడుకుంటున్నారు.

## ఎన్నికల్లో సిత్రాలు..

## డబ్బులు తీసుకొని ఓటు వేయలేదని రచ్చ

**హైదరాబాద్ :** మూడు విడతల పంచాయతీ ఎన్నికల సమరంలో మొదటి విడత పూర్తయింది. గెలిచిన వాళ్లు గెలిచారు. ఓడిన వాళ్లు ఓడారు. అయితే గెలిచిన వాళ్ల డబ్బులు ఖర్చయ్యాయని ఇంటికెళ్లి తలుపులేసుకుని ఏడుస్తున్నారో లేదో కానీ ఎన్నికను సీరియస్ గా తీసుకుని డబ్బులు కూడా పంచి ఓడిపోయిన వారి పరిస్థితి ఘోరంగా ఉంది. తమ గ్రామంలో వారు డబ్బులు తీసుకుని కూడా తమకు ఓట్లేయలేదని తెలిసి వారు పూర్తిగా మథనపడిపోతున్నారు. బహిరంగంగానే ఏడుస్తున్నారు. కొంత మంది తమ డబ్బులు తమకు వెనక్కి ఇచ్చేయాలని తాము పంచిన వారి దగ్గరకుపోయి డిమాండ్ చేస్తున్నారు. పలు చోట్ల పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచి పోటీ చేసిన ఒక సర్పంచి అభ్యర్థులు, ఓడిపోయిన తర్వాత అదే డబ్బులను తిరిగి వసూలు చేసుంటున్న ఘటనలు జరుగుతున్నాయి. నార్కట్ పల్లిలో ఓ గ్రామంలో ఓ పార్టీ మద్దతుదారు పోటీ చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు పంచాడు. కానీ, ఫలితాల్లో ప్రత్యర్థి ఏకంగా 450 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. ఇది చిన్నతేడా కాదు. దాదాపుగా 70 శాతాకానిపైగా జనం ప్రత్యర్థికి ఓట్లేశారు. అంత శాతం మందికి ఈ అభ్యర్థి డబ్బులు పంచాడు. అందుకే గ్రామంలోని ఇంటింటికీ తిరిగి దేవుడి ఫోటో పట్టుకొని విలపించాడు. “మీరు నాకు ఓటు వేస్తే దేవుడి మీద ప్రమాణం చేసి చెప్పండి. లేదంటే, నేను మీకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వండి అని ఓటర్లను వేడుకున్నాడు. ఆయన ఏడుపును చూసి చాలా మంది తిరిగి ఇచ్చేశారు. 50 లేదా 60 ఓట్ల తేడాతో ఓడిపోతే మాకు డబ్బులు అడగకపోయేవాళ్లమే. కానీ, 450 ఓట్ల మెజార్టీతో ఓడిపోయినందుకు తిరిగి అడుగుతున్నాము. ఓటర్లు మోసం చేశారని వాళ్ల వాదన. కానీ రాజకీయాల్లో డబ్బులు తీసుకుంటే ఓట్లేస్తారని కాదు. ఇప్పుడు అన్నిపార్టీల వారూ డబ్బులు ఇస్తున్నారు. ఓటర్లు తమకు ఇష్టమైన వారికి వేస్తున్నారు. ఆ సూక్ష్మాన్ని రాజకీయ నేతలు అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ రాజ్‌లో భాగంగా, గ్రామాల్లో ఓటర్ల మధ్య డబ్బు పంపిణీ ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. నేక చోట్ల డబ్బు, మద్యం పంపిణీ ఫిర్యాదులు ఎన్నికల సంఘానికి వస్తున్నాయి. డబ్బులు పంచి గెలవాలనుకున్న రాజకీయ నేతలు ఆ పని చేస్తున్నారు. కానీ ఇప్పుడు అన్ని పార్టీల అభ్యర్థులు అదే పని చేస్తున్నారు. ప్రతి పార్టీ నుంచి ఓటర్ కు డబ్బులు చేరుతున్నాయి. కానీ ఓటర్ కు ఉండేది ఒక్క ఓటే. ఆ ఓటర్ తాను ఎవరికి వేయాలనుకుంటున్నాడో అతనికే ఓటు వేస్తాడు. అప్పుడు డబ్బులు పంచి ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. అందుకే రాజకీయ నేతలు డబ్బులు మిగుల్చుకోవడానికైనా క్లీన్ పాలిటిక్స్ చేయాల్సిన అవసరం కనిపిస్తోంది.

## ఇడ్లీ, దోశెలతో రాజకీయ చర్చలు

**హైదరాబాద్ :** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)తో చేశారు. ఈ భేటీ రామేశ్వరం కేఫ్ మాధాపూర్ బ్రాంచ్ లో జరిగింది. దక్షిణ భారతీయ వంటకాలకు ప్రసిద్ధి చెందిన ఈ కేఫ్‌లో ఇడ్లీ, దోసెసెలు తిన్నారని సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ సన్నిహిత భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా శుక్రవారం కేటీఆర్ నంది నగర్ నివాసంలో బీఆర్ఎస్ నేతలు టి హరీష్ రావు, ఇతరులతో సమావేశమయ్యారు. శనివారం ఉదయం ఓ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలేష్ మధ్యాహ్నం లంచ్ కు రామేశ్వరం కేఫ్ కు వెళ్లారు. అక్కడ కేటీఆర్ తో కలిసి లంచ్ చేస్తూ పలు అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో దేశ రాజకీయ పరిస్థితులు, తెలంగాణ రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ టీమ్ నుంచి విడుదల చేసిన వీడియోలో ఇద్దరూ కలిసి టేబుల్ వద్ద కూర్చుని దోసెలు తింటూ కనిపిస్తున్నారు. ఈ భేటీ రెండు ప్రాంతీయ పార్టీల మధ్య సన్నిహిత సంబంధాలను మరోసారి హైలైట్ చేసింది. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్‌లో యాదవ సమాజం సమావేశంలో కూడా పాల్గొన్నారు. రామేశ్వరం కేఫ్, బెంగళూరు నుంచి విస్తరించిన ప్రముఖ చైన్, దక్షిణ భారతీయ బ్రేక్‌ఫాస్ట్ ఐటెమ్స్‌కు పేరొందింది. ఈ భోజన భేటీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేటీఆర్ ఉదయం తాజ్ కృష్ణ హోటల్ లో సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో విజన్ ఇండియా సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా జరిగింది. మొదట సమావేశాన్ని బెంగళూరు లో నిర్వహించిన సమాజ్ వాది పార్టీ.. రెండో సమావేశాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. టెక్నాలజీతో పాటు వస్తున్న సవాళ్లు, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్న అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. అయితే ఆ తర్వాత లంచ్ మాత్రం తాజ్ కృష్ణాలో చేయకుండా.. రామేశ్వరం కేఫ్ ను ఎంచుకున్నారు. అఖిలేష్ యాదవ్ కు దక్షిణాది వంటకాలంటే ఇష్టం. ఆయన బెంగళూరులోనే ఎక్కువ కాలం చదువుకున్నారు

## ఎన్నికల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**జగిత్యాల :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల సామగ్రిని పంపిణీని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను తరలించడానికి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కన్నం హరిణి, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండల కేంద్రం లోని పల్లె దవాఖానలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది,వ్యాక్సిన్లు మందుల స్టోర్ రూంలో పరిశీలించారు ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల:**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు,సిబ్బందికి సూచనలు చేశారు.ఎస్ ఈ సీ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు.

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు



**రాయ్ పూర్ :** రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్ధాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్ధాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవూతు వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్‌కౌంటర్‌లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# లోకాయుక్త కోసం అన్నాహజారే దీక్ష



**న్యూఢిల్లీ :** సామాజిక కార్యకర్త అన్నాహజారే మరోసారి నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. తన స్వగ్రామం మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న దీక్ష చేస్తున్నట్టు తాజాగా వెల్లడించారు. లోకాయుక్త చట్టం అమలు విషయంలో మహారాష్ట్ర సర్కారు విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఎంతో కీలకమైన ఈ చట్టంపై పలుసార్లు హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని హజారే విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అన్నాహజారే తెలిపారు. తాను చేపట్టేబోయే ఈ నిరాహార దీక్షయే చివరిది అవుతుందేమోనని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.లోకాయుక్త చట్టం అమలు కోసం 2022లోనే అన్నా హజారే రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్షకు దిగారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు. అనంతరం ప్రభుత్వం ఓ కమిటీ ఏర్పాటుచేసి.. బిల్లును తయారుచేసింది. ఈ బిల్లును శాసనసభ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. చట్టం విషయంలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే మండిపడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తాను ఏడుసార్లు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదన్నారు. అందుకే నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఏళ్లు గడుస్తున్నా లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో తెలియట్లేదని ఆయన విమర్శించారు.కాగా, 2011లో జన లోక్‌పాల్‌పై అన్నాహజారే చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి.. కేంద్రంలోని నాటి యూపీయే ప్రభుత్వం లోక్‌పాల్ చట్టాన్ని తీసుకొచ్చింది. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్నిఢిల్లీ రామ్‌లీలా మైదానంలో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. కాలాంతరంలో జన్ లోక్ పాల్ కోసం పట్టుబట్టిన హజారే.. తన ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇక, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయే దారుణ ఓటమికి ఈ ఉద్యమం కూడా ఓ కారణం. బేజేపీ మ్యానిఫెస్టోలో సమర్థ లోక్ పాల్ కోసం హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో ఒరగబెట్టింది ఏమీ లేదని హజారా విమర్శించారు.

# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర




**న్యూఢిల్లీ :** ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్ధంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి కలకలం రేపింది. తన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ఇక్బాల్ హుస్సేన్ మాటలను ఎవరూ నమ్మవద్దని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, జనవరి 6న డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. "6, 9 తేదీలు డీకేకు అద ృష్ట సంఖ్యలు. ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్‌పై అధిషా'నం సానుకూలంగా స్పందిస్తోంది. పార్టీ నిర?యానికి మేమంతా కట్టుబడి ఉంటాం" అని ఆయన పేర్కొన్నారు. ఇక్బాల్ వ్యాఖ్యలకు మరో ఎమ్మెల్యే శివగంగ బసవరాజ్ కూడా మద్దతు పలికారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు విషయంలో పార్టీ అధిషా'నం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నాయకత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నేతలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. కాగా, తన బలాన్ని ప్రదర్శించేందుకు విందు సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా డీకే శివకుమార్ కొట్టిపారేశారు. తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని, పార్టీలో ముఖ్యమంత్రితో



సహా 140 మంది ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్ అని ఆయన స్పష్టం చేశారు.

## శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పొంచి ఉన్న ముప్పు..




మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్‌ఐ నుంచి ముప్పు పొంచి ఉన్నట్లు కేంద్ర హెూంశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి కూడా సమాచారం అందడంతో కేంద్రం ఇప్పటికే ఆయనకు కల్పిస్తున్న జెడ్ ప్లస్ భద్రతని మరింత కట్టుదిట్టం చేసింది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పాక్ గూఢచార సంస్థ ఐఎస్‌ఐ లక్ష్యంగా చేసుకుందని, ఆయన గురించిన సమాచారాన్ని ఐఎస్‌ఐ సేకరిస్తున్నట్లు తాము గుర్తించామని పేర్కొంటూ మధ్యప్రదేశ్ డీజీపీకి కేంద్ర హెూంశాఖ ఒక లేఖ పంపింది. ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, భోపాల్‌లోని ఆయన నివాసం వద్ద భద్రతను సమీక్షించి పటిష్టం చేశారు. అటు ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసం వద్ద కూడా భద్రతను పెంచారు. ప్రస్తుతం ఉన్న భద్రతాసిబ్బందికి అదనంగా మరి కొంతమందిని మోహరించారు. అయితే ఇప్పటికే %%ం సెక్యూరిటీ ఉండగా.. దానిని మరింత పటిష్టం చేయడం కోసం ఎంతమందిని పెంచారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. అయితే ఈ హెచ్చరికల నేపథ్యంలోనూ శివరాజ్ సింగ్ చౌహాన్ తన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం భోపాల్‌లోని స్మార్ట్ సిటీ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజూ మొక్కలు నాటాలనే తన సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టానని, పచ్చదనం పెంచేందుకు అందరూ కలిసి రావాలని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా భారత్‌లో జెడ్ ప్లస్ కేటగిరీని అత్యంత కట్టుదిట్టమైన భద్రతగా పరిగణిస్తారు. ఈ కేటగిరీ కింద 10 మందికి పైగా ఎన్‌ఎస్‌జీ కమాండోలతోపాటు, మొత్తం 55 మంది శిక్షణ పొందిన సిబ్బంది ఒక వ్యక్తి భద్రతా విధుల్లో ఉంటారు. ఈ కమాండోలు మార్షల్ ఆర్ట్స్‌లోనూ నిషా?తులు.

## 'ఇలాంటి వాళ్లకు గుణపాఠం నేర్పాలి'
## హిట్ అండ్ రన్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్య



మహారాష్ట్ర రాజధాని ముంబైలో గత ఏడాది చోటుచేసుకున్న హిట్ అండ్ రన్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తు చేపట్టేందుకు నిరాకరించింది. ఇలాంటి వాళ్లకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. బైక్‌పై వెళ్తున్న దంపతులను నిందితుడు తన కారుతో అతివేగంగా ఢీకొట్టడమే కాకుండా, అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. చేసిన నేరానికి అతడు కొద్ది రోజులపాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. కాగా గత ఏడాది ముంబైలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దాంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. అనంతరం కారు మహిళపై నుంచి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కావేరి నక్వా (45) అనే మహిళ అక్కడికక్కడే మరణించింది. ఆమె భర్త గాయపడ్డారు. ఇదిలావుంటే ప్రమాదం తర్వాత మిహిర్ కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబై హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ న్యాయస్థానం బెయిల్‌ను తిరస్కరించింది. దాంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.

## ఢిల్లీలో 'తీవ్ర'స్థాయికి వాయు కాలుష్యం...



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ప్రమాదకర స్థాయికి చేరింది. గాలి నాణ్యత 'తీవ్ర' కేటగిరీకి పడిపోవడంతో, వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ శనివారం కీలక నిర?యం తీసుకుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ వ్యాప్తంగా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కింద మూడో దశ ఆంక్షలను తక్షణమే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 400 మార్కును దాటడమే ఈ నిర?యానికి కారణం. గత మూడు రోజులుగా ఏక్యూఐ క్రమంగా పెరుగుతూ వచ్చింది. డిసెంబర్ 10న 259గా ఉన్న సూచీ, 12వ తేదీ నాటికి 349కి చేరి, చివరకు 'తీవ్ర' స్థాయిని దాటింది. చాలా తక్కువ వేగంతో వీస్తున్న గాలులు, స్థిరమైన వాతావరణం కారణంగా కాలుష్య కారకాలు గాలిలోంచి బయటకు వెళ్లకుండా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోనే పేరుకుపోయాయని %జూాువీ% వివరించింది. ముఖ్యంగా శీతాకాలంలో అధికంగా ఉండే పీఎం 2.5 కణాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. మూడో దశ ఆంక్షలలో భాగంగా, ఇప్పటికే అమల్లో ఉన్న ఒకటి, రెండు దశల నిబంధనలతో పాటు మరిన్ని కఠిన చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా, ఢిల్లీ బయట రిజిస్టర్ అయిన బీఎస్-4 డీజిల్ తేలికపాటి వాణిజ్య వాహనాలు (%ూజఎ%) రాజధానిలోకి ప్రవేశించడంపై నిషేధం విధించారు. అయితే, నిత్యావసర సరుకులు, అత్యవసర సేవలు అందించే వాహనాలకు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు. అదే సమయంలో, బీఎస్-3, అంతకంటే పాత డీజిల్ వాణిజ్య వాహనాలపై పూర్తి నిషేధం కొనసాగుతుందని, వాటికి అత్యవసర సేవల్లో ఉన్నప్పటికీ ప్రవేశం లేదని స్పష్టం చేశారు. నిర్మాణ ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణ చర్యలను కఠినంగా తనిఖీ చేయాలని, కాలుష్యానికి కారణమయ్యే కార్యకలాపాలపై నిఘా పెంచాలని అధికారులను %జూాువీ% ఆదేశించింది. పౌరులందరూ 'గ్రాప్-3' నిబంధనలను పాటించి సహకరించాలని కోరింది. వాతావరణ శాఖ అంచనాల ఆధారంగా గాలి నాణ్యతను నిరంతరం సమీక్షిస్తామని సబ్-కమిటీ తెలిపింది.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Maria, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.